

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
25-5-2024
పేజీల 5
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

ఉత్కంఠకు 10 రోజులే..!

- ఊపు మీదున్న ఇరు పార్టీల నేతలు
- గ్రామ...వార్డుల్లో...సిగలు పట్టుకుంటున్న మహిళా కేడర్
- ముఖ్య నేతలంతా ఆధ్యాత్మిక...పర్యాటక కేంద్రాల్లోనే
- ఈ నెలాఖరు వరకూ ఇంటి పట్టుకు రాని నేతలు
- ఊరంతా పండెం సందడి..!



విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: ఎన్నికల పోలింగ్ పూర్తయినా రాజకీయం మాత్రం మాంచి కాక మీదుంది. ఏ పార్టీ గెలుస్తాదనే సంగతి పక్కన పెడితే గ్రామ, వార్డుల్లో మాత్రం రాజకీయ వేడి ఏ మాత్రం తగ్గినట్టు లేదు. ఫోటా మోటా నేతలు ఇప్పటికే ఊర్లు వదిలి ఆధ్యాత్మిక...పర్యాటక కేంద్రాల్లో పర్యటిస్తుంటే...లోకల్ నేతలు మాత్రం మా పార్టీ గెలుస్తాదంటే....కాదు మా పార్టీయే గెలుస్తాదంటూ వాదనలకు దిగుతున్నారు. ఇదిలా ఉంటే మహిళలు వీధి కుళాయిల వద్ద రాజకీయ రణ రంగం సృష్టిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత పోలింగ్‌కు సుధీర్ఘ కాలం వ్యవధి ఉండడంతో ఎన్నికల వ్యయం పెరిగిపోవడం... కేడర్‌ను నిరంతరం సంరక్షించుకో వడానికి ఎక్కువ మొత్తాన్ని వ్యయం చేయడం... అభ్యర్థులకు తలనొప్పిగా మారింది. ఏదోలా పోలింగ్ అయ్యిందనే సరికి కౌంటింగ్ సమయం ఎక్కువ రోజులు ఉండడంతో అభ్యర్థులు ఆందోళనకు లోనయ్యారు. ఎలాగూ ఎన్నికల ప్రచారం కోసం రాత్రింబవళ్లూ కష్ట పడి తిరగడంతో ఇప్పుడైనా రిలాక్సేషన్ కోసం ఊరొదిలి వేర్వేరు ప్రాంతాలకు సేద తీరేందుకు వెళ్లిపోయారు. అసలు నేతలు ఇలా ఊర్లో లేకపోయినా రాజకీయ సందడితో గ్రామాలు...నగరాలు మునిగితేలు తున్నాయి. ఏయే పేటల్లో ఎన్నెన్ని ఓట్లు పడ్డాయో లెక్కలేసుకుంటూనే అందులో మన ఓట్లెన్ని...ప్రత్యర్థి పార్టీకెన్ని అనే వాదోపవాదాలతో ఎక్కడ చూసినా సందడే కనిపిస్తోంది. మరో పది రోజుల్లో కౌంటింగ్ కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఆ రోజు గెలిచేదెవరో...ఓడే

మిగతా 2లో

కంబోడియా బాధితులకు విముక్తి

- విశాఖలో స్వాగతం పలికిన పోలీస్ యంత్రాంగం -సీపీ చర్యల్ని అభినందించిన విశాఖ వాసులు -
సైబర్ నేర నియంత్రణకు ప్రయత్నించిన పోలీస్ యంత్రాంగం

విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: విశాఖ పోలీసులు మరో సైబర్ క్రైం రాకెట్‌ను ఛేదించారు. ఉద్యోగాల పేరిట కంబోడియా దేశానికి తీసుకు వెళ్లి అక్కడ చిత్ర హింసలకు గురిచేయడమే కాకుండా సైబర్ నేరాలు చేసేందుకు ఒత్తిడి చేసే మఠాల జాడ తెలుసుకోగలిగారు. తద్వారా పొరుగు దేశంలో ఇబ్బందులు పడుతున్న 60మంది(వివిధ దశలో విశాఖ చేరుకున్న వారిని)ని స్వస్థలాలకు తీసుకు వచ్చి విముక్తి కలిగించారు. విశాఖ పరిధిలోని పలువురు యువతను లక్ష్యంగా చేసుకుని కంబోడియా వాసులు అక్కడ ఉద్యోగాలున్నాయంటూ ఆహ్వానించేవారు. కొన్నాళ్ల తర్వాత తెలుగు వాళ్లతో తెలుగువాళ్ల చిరునామాలు కనుక్కొని ఫెడెక్స్ కొరియర్ పేరిట ఖాతాల్లోని నిధులు మాయమయ్యేలా సైబర్ నేరాలకు శిక్షణ ఇప్పించి బాధితులపై ఒత్తిడి తెప్పించేవారు. దీంతో తాము అక్కడ అన్ని విధాలా ఇరుక్కు పోయామని, తమకు మోక్షం కల్పించాలని బాది ,తులు వారి తల్లిదండ్రులకు చెప్పడం, ఆ తల్లిదండ్రులు తమ పిల్లల్ని కాపాడాలం టూ విశాఖ పోలీసుల్ని ఆశ్రయించడం తెలిసిందే. అంతేకాకుండా

మిగతా 2లో

అణువణువునా సిసి కెమారాల నిఘా

జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మే 24, మేజర్‌న్యూస్: కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల ప్రతి రోజు తనిఖీలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్స్ ను పాడేరు రిటర్నింగ్ అధికారి, జేసి భావన వశిస్ట్, ఎస్పి తుహిన్ సిన్హా తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ హాల్స్ ను సందర్శించి పలు సూచనలు జారీ చేసారు. డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 28- అరకు వ్యాలీ, 29-పాడేరు నియోజక వర్గాల కౌంటింగ్ కు సంబంధించి అరకు పార్లమెంట్ లో గల పాడేరు, అరకు సిగ్మెంట్లకు వేరువేరుగా, అసంబ్లీ నియోజకవర్గాలకు వేరువేరుగా ఏర్పాటు చేసిన నాలుగు కౌంటింగ్ హాల్స్ ను పరిశీలిం చారు. పోలింగ్ ఏజంట్లకు ఏర్పాటు చేస్తున్న ఐరన్ మెస్ పనులు పూర్తి చేసి, సిసి కేమారాలు వినియోగంలోకి తీసుకు రావాలని, ప్రతి హాలులో 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రదేశంలోను అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. ప్రతి కదిలకను సిసి కెమారాలు కేచ్ చేసే విధంగా కేమారాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేని విధంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

మిగతా 2లో

అధికారంలోకి రావడం ఖాయం

- పేదలు వ్యతిరేకి చంద్రబాబు -ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రజలకు
-ఎన్నికల్లో విజయం కోసం పని చేసిన నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు
-మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం బ్యూరో, మే 24, మేజర్‌న్యూస్: వచ్చే మా ప్రభుత్వం మాదని,విజయం సాధించడం ఖాయమని,అధికారంలోకి వస్తామని ఆత్మ విశ్వాసంతో ఉన్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం విజయనగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా పార్టీ వస్తుందని,9 న తేదిన సిఎం గా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు, ఐదేళ్లు ప్రభుత్వం ప్రజా అవసరాలు గుర్తించి జీవన ప్రమాణాలు పెరిగే విధంగా తీసుకున్న ప్రతి నిర్ణయం మా విజయానికి బాసటగా నిలుస్తున్నయని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చేయడం లో,మహిళలు ఆత్మ గౌరవం పెంపొందించుకుని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని ఏ సూచిక చూసిన విషయం అర్థమవుతుందన్నారు. అన్ని రంగాల్లో దేశంలో 3,4 స్థానాల్లో ల రాష్ట్రం నిలబడిందన్నారు. పేదరిక నిర్మూలనా విషయంలో,విద్యా వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని రావడం జరిగిందన్నారు. మరలా అవే పథకాలు కొనసాగాలంటే వైసిపి కి ఓటు వేయాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజలు సహకరించారన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో స్వాతంత్ర్యం

మిగతా 2లో

మలేరియా వ్యాధి నివారణపై
ప్రజల్లో అవగాహన అవసరం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ భాష

పాడేరు, మే 24, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాలు ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా మలేరియా అధికారి చింతల వీధి సబ్ సెంటర్ పరిదీ లోని గ్రామాన్ని సందర్శించి ప్రతి ఇంటికి వెళ్లి అందరూ ఆరోగ్యంగా ఉన్నారా...? వైద్య సేవలు అందరికీ అందుతున్నాయా...?, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బంది వారానికి వస్తున్నారా... లేదా ...?అంటూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకోన్నారు. ఈ సందర్భంగా మలేరియా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ .... దోమలు పెరగకుండా మంచి నీటి డ్రమ్ములను, ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసుకోవాలని, మూతలు వేసుకోవాలని, టైర్లు ,కొబ్బరి బోండాలు, ఇతర చిన్న చిన్న పాత్రల్లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, అందరూ దోమతెరలు సక్రమంగా వాడాలని, దోమలు పెరగడం వలన మలేరియా డెంగ్యూ మొదలైన ప్రాథమిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, దోమలు పెరగకుండా ముందే నివారణ చర్యలు తీసుకోవాలని, దానిలో భాగంగా ప్రతి శుక్రవారం అందరూ ఫ్రైడే- డ్రైడే పాటించాలని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరికైనా మలేరియా జ్వరం వస్తే ప్రభుత్వాసుపత్రిలో వచ్చి చికిత్స చేసుకోవాలని ప్రైవేట్ ఆస్పత్రి వైపు వెళ్లకూడదని ప్రజలకూ సూచించారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ... వర్సకాలం వస్తునందున మరియు వ్యాధుల సీజన్ ప్రారం భమైనందున అందరూ ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని ప్రతి శుక్రవారం డ్రమ్ములు ఇతర మంచినీరు వాడే పాత్రలను పరిశుభ్రంగా చేసుకొని ఆరబెట్టుకోవాలని, ఆయన ప్రజలతో ముచ్చటించారు .ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధనుంజయ్, హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి- సంధ్య , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శాంతికి మారుపేరుగా ఖ్యాతికి సహకరించాలి

ఎస్పీ మురళీకృష్ణ

రావికమతం, మే 24, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా శాంతికి మరో పేరుగా ఖ్యాతిని ఆర్జించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ కోరారు. స్థానిక తిరుమల కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన నియోజవర్గ స్థాయి రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి ఘర్షణలు వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు లేని జిల్లాగా ఇప్పటికే అనకాపల్లి జిల్లా ఉందన్నారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ప్రజలు రాజకీయ నాయకులు

మిగతా 2లో

మూడు రోజుల ముందే
ఏర్పాట్లు పూర్తికావాలి

- ఓట్ల లెక్కింపు కోసం పకడ్బంధీ ఏర్పాట్లు
- సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు
- రెండు కేంద్రాల వద్దా పబ్లిక్ కమ్యూనికేషన్ సెంటర్లు
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విజయనగరం బ్యూరో, మే 24, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు కోసం పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. లెక్కింపు ప్రక్రియ నిర్వహణ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షించారు. ఆయా శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, సకాలంలో పూర్తి చేసే విధంగా అన్ని వసతులతో ఎక్కింపు కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లెండి కళాశాలలో చీపురుపల్లి, గజపతినగరం, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లు లెక్కింపు జరుగుతుందని, జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. లెండి కళాశాల లెక్కింపు కేంద్రాలనికి మెప్మా పిడి సుధాకరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జెఎన్‌టియు కేంద్రానికి డిప్యుటీ సిఇఓ రాజ్‌కుమార్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి ఇన్‌ఛార్జులుగా ఉంటారని తెలిపారు. ఏర్పాట్లను వీరు పర్యవేక్షించాలని ఆదేశించారు. లెండి కళాశాలలో

మిగతా 2లో

నేడు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలు

- ఉదయం 7:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి -ఉదయం 8:30 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదు -జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు

శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఈనెల 25వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25వ తేది శనివారం జిల్లాలో నాలుగు కేంద్రాల్లో ఎచ్చెర్ల మండలం, చిలకపాలెం జంక్షన్ శ్రీశివాని

మిగతా 2లో

ఈవీఎంల చుట్టూ 176 సీసీ కెమెరాలతో నిఘా

- 500 మంది పోలీసులతో భద్రత -ఎన్నికల అనంతరం భద్రత, పర్యవేక్షణ, కౌంటింగ్

విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: ఎన్నికల పోలింగ్ అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లను జిల్లా అధికారులు చేశారు. దీనికోసం కేంద్ర బలగాలతో పాటు 500 మంది సివిల్ పోలీసులు మూడు అంచెల్లో భద్రత అందిస్తున్నారు. 176 సీసీ కెమెరా లతో నిత్యం ఈ ప్రాంతాన్ని మానిటరింగ్ చేస్తున్నారు. పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలను సురక్షితంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున తెలిపారు. కౌంటింగ్‌కు 1,022 మంది కేటాయింపు విశాఖ పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు,

మిగతా 2లో

కౌంటింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్: కౌంటింగ్ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన, పట్టు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా వచ్చే నెల 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపునకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, విధి విధానాలపై అంబేద్కర్ ఆడిటోరియంలో కౌంటింగ్ సూపర్‌వైజర్‌లు, మైక్రో అబ్జర్వర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్లు తదితర సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులు అందరినీ ఈ సందర్భంగా అభినందించారు. అదే స్ఫూర్తితో కౌంటింగ్ విజయవంతం చేయాలని కోరారు. కచ్చితమైన, సమర్థవంతమైన ఓట్ల లెక్కింపునకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో సిబ్బందిని సన్నద్ధం చేయడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) లెక్కింపు కంటే

మిగతా 2లో

ఉత్కంఠకు 10 రోజులే..!

(మొదటి పేజీ తరువాయి)

దెవరో తేలిపోనుంది. కానీ అంత వరకూ ఆగలేక ఇప్పటి నుంచే తల రాతలను ఎవరు చెబుతారోనని ముందే ఫలితం రాబట్టే యత్నం చేస్తున్నారు. తమకనుకూలంగా ఫలితం రాకపోతే పరిస్థితి ఏంటనే లెక్కల్లోనూ క్రొందరు నేతలు తలమునకలై పోతున్నారు. ఈ సారి ఫలితం తమదే అన్నట్టుగా ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యవహరించడం కేడర్‌లో గందరగోళానికి దారి తీస్తోంది. ఓటర్ నాడి ఎవరికీ అంతుపట్టకపోయినా ఊహించని విధంగా పెరిగిన ఓటింగ్ శాతం పై మాత్రం ఇరు పార్టీల ముఖ్య నేతలు ఆశలు పెట్టుకున్నారు. అందుకు తగ్గట్టుగానే ఎవరి ప్రణాళికలను వారు అమలు చేసుకునేందుకు తహతహలాడుతున్నారు. వైసీపీ నేతలు అయితే విశాఖలోనే ప్రమాణ స్వీకారం అంటూ ఇప్పటికే హడావిడి చేసేస్తున్నారు.

విశాఖ చుట్టూ పందెం కోళ్లు...!

సరిగ్గా 10 రోజుల్లో కౌంటింగ్ పూర్తికానుంది. అంటే ఇన్ని రోజుల ఉత్కంఠకు ఆ రోజు తెరపడనుంది. ఆ రోజు కోసం అంతా ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలోనే విశాఖకు ఓ ప్రత్యేకత ఉంది. వైసీపీ గెలిస్తే ....విశాఖ రాష్ట్ర రాజధాని అని ఆ పార్టీ ప్రకటించింది. అంతే కాదు...విశాఖలోనే ప్రమాణ స్వీకార మహోత్సవం ఉంటుందని కూడా ప్రకటించడంతో ఇప్పుడు అందరి చూపూ విశాఖ పైనే ఉన్నాయి. ఒక వేళ టీడీపీ గెలిస్తే విశాఖ పరిస్థితి ఏంటనే దానిపై కూడా ఉత్కంఠ నెలకొంది. అందుకే ఇప్పుడు మహా విశాఖ చుట్టూ పందెం రాయుళ్లు కాపుకాస్తున్నారు. వైసీపీ గెలవదని వందకు రెండొందలు అంటూ టీడీపీ నేతలు...ఆ పార్టీ అనుయాయులు పెద్ద ఎత్తున పందెం కాస్తున్నారు. దీంతో టీడీపీ నేతల పందెం జోరే విశాఖలో అధికంగా కనిపిస్తోంది. వైసీపీ గెలుస్తాదని పందెం కాసే వారికి వ్యతిరేకంగా డబుల్ మొత్తాలు పెట్టి మరీ పందెం జోరు పెరుగుతుండడం ఇప్పుడు అన్ని పార్టీలను కలవరపెడుతోంది. ఇంతకీ ఏ పార్టీ గెలుస్తాదో అన్న సంగతి పక్కన పెడితే పందెం రాయుళ్ల జోరు ఇప్పుడు విశాఖలో హాట్ హాట్‌గా ఉంది.

అధికారంలోకి రావడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మా పాలన నచ్చితే ఓటు వేయాలని అడిగిన నాయకుడు లేరని,ఒక్క జగన్మోహన్ రెడ్డి అలా అడిగారన్నారు. జిల్లాలో ఏదైతే గత ఎన్నికల్లో 9 స్థానాల్లో గెలిచమో అదే విశ్వాసంతో ఈ సారి గెలుస్తామని నమ్మకంతో ఉన్నామన్నారు. విద్య,వైద్య పరంగా,సంక్షేమం పథకాలు అమలులో అవినీతి లేకుండా ప్రజలకు అందించడం జరిగిందన్నారు.అనుకున్న దానికంటే ఎక్కువ ఓటింగ్ శాతం పెరిగింది.మా పట్ల ప్రజలు నమ్మకముంచి ఆశీర్వదించారన్నారు. పార్టీ కార్యకర్తలు అందరు ఒకే మాట మీద సిఎంగా మరలా జగన్మోహన్ రెడ్డి అవ్వాలని,మంచి పరిపాలన అందించాలని కృషి చేశారన్నారు. ప్రజలకు గుమ్మం ముందుకు పరిపాలన తీసుకొచ్చాం,దేశంలో ఎక్కడా లేని వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. ఇతర రాష్ట్రాలు వారు వచ్చి చూసి మెచ్చుకోవడం జరిగిందన్నారు. వైద్య శాఖలో అన్ని పోస్టులు భర్తీ చేసి వైద్య సదుపాయం అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. విద్యా రంగంలో మూడో తరగతిలో స్పోకెన్ ఇంగ్లిష్ పెట్టడం,వివిధ పరీక్షలు పెట్టడం,విద్యా కానుక,విద్యా దీవెన, జగనన్న గోరు ముద్ద,సి బి ఇ ఎస్ ఈ అమలు చేయడం వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొని రావడం జరిగింది అన్నారు. ప్రతి తరగతి లో స్మార్ట్ టీవి లు తో విద్యా బోధన, 8 వ తరగతి నుంచి టాబ్ లు ఇవ్వడం జరిగిందన్నారు. కోటి 25 లక్షలు ఇచ్చి విదేశీ విద్యకు ప్రోత్సహించడం జరిగింది. ప్రపంచంలో 100 యూనివర్సిటీల తో అన్ లైన్ తరగతులు ఇప్పించడం జరిగింది. ప్రైవేటు స్కూల్స్ కంటే ప్రభుత్వ విద్యా సంస్థలు లో పది,ఇంటర్ లో ఫలితాలు మెరుగుకు కృషి చేయడం జరిగిందన్నారు.ఇవి కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని ప్రజలను కోరాం,ప్రజలు ఆశీర్వదించారు అన్నారు. ఎన్నికల్లో పాల్గొన్న పార్టీ నాయకులకు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు. విలేకర్ల అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ప్రతి దానికి లేఖలు రాయడం జరిగిందన్నారు.ఆయన పెన్షన్.పంపిణీపై లేఖ రాయడం వలన 32 మంది వృద్దులు చనిపోయారు. చేయూత , ఇన్ ఫుడ్ సబ్సిడీ ఇవ్వడం కోసం లేఖ,విద్యా దీవెన కోసం లేఖ రాశాడు,చంద్రబాబు పేదవాడి సంక్షేమం ఆయనకు నచ్చదు,వ్యవసాయం శుద్ధ దండగ అని చెప్పిన వ్యక్తి ఆయన అన్నారు. ఆయనకు ధనవంతులు,బలవంతులు. బల్సిసి వారే కావాలి అందుకే ఆయన లేఖలు రాస్తాడన్నారు.హింసాత్మక ఘటనలు పై ఆరోపించడం మాములేనని ,వైజాగ్ లో జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకోవలన్నారు. రాష్ట్రంలో 9 ప్రాంతాల్లో ఈ విఎం ధ్వంసం చేశారు.వాటి మీద ఎందుకు టిడిపి వారు మాట్లాడారన్నారు.ఓడి పోతమనే బయమతో బురదజల్లే చర్యలు తప్ప మరొకటి కాదన్నారు.

ఏ ప్రాంతంలో అయితే ఎస్పీ స్థాయి అధికారులను బదిలీ చేసారో ఆ ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగాయన్నారు. టిడిపి నాయకులే దాడి చేయడం వలన జరిగాయన్నారు. ఎన్నికల అయ్యాయి,అన్ని పార్టీలు సమన్వయం పాటించాలన్నారు. మా నాయకుడు చెప్పి విదేశాలకు వెళ్ళారు,మిగిలిని వారు ఎక్కడికి వెళ్లారో తెలియదు. రాష్ట్రంలో ఇటువంటి వాతవరణంలేదు సమన్వయం పాటించాలని కోరడం జరుగుతుందన్నారు. 175 సీట్లు గెలిచి తీరుతామన్నారు. మా పరిపాలన చూసి ఓటియండి అని స్వాతంత్ర్యం అనంతరం చెప్పిన నాయకుడు లేడన్నారు. అటువంటి నాయకుడు దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని అన్నారు. నా పరిపాలన చూసి చంద్రబాబు ఓటు వేయాలని అడిగారా అని ప్రశ్నించారు. మోడీ రెండు ధఫాలుగా రాష్ట్రంలో పర్యటించారు ఎక్కడైనా పదేళ్ల పాలన చూసి ఓటేయాలని ఎందుకు అడగలేదన్నారు. రాబోయే కాలంలో జరిగే ఎన్నికల్లో ఆయన పరిపాలన గురుంచి చెప్పుకునే పరిస్తితి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. మారిన మనిషి నమ్మి చంద్రబాబుకి గతంలో అధికార్మిస్తే అందరినీ మోసం చేసిన వ్యక్తి అన్నారు.జాబ్ కావాలంటే బాబు రావాలని వంటివి చెప్పిన విషయం ప్రజలు గ్రహించి ఆయనను ఓడించిన విషయం తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లో కష్ట పడి పనిచేసిన నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు అధికారంలోకి వస్తామని పూర్తి విశ్వాసంతో ఉన్నామన్నారు. విలేకర్ల సమావేశంలో డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు.

ఈవీఎంల చుట్టూ 176 సీసీ కెమెరాలతో నిఘా

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షించేందుకు గానూ కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లు, మైక్రో అబ్జర్వర్లు కలిపి 997 మంది అవసరమయ్యారు. రిజర్వ్ సిబ్బందితో కలిపి 1,022 మందికి సంబంధించి ర్యాండమైజేషన్ నిర్వహించారు. కౌంటింగ్ సూపర్ వైజర్లు 312, అసిస్టెంట్ సూపర్ వైజర్లు 357, మైక్రో అబ్జర్వర్లు 328 మందికి విధుల కేటాయించారు. కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, పోలీస్ కమిషనర్ విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ యామ్లను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. పోలీసు కమిషనర్ డా. ఎ. రవిశంకర్తో కలిసి పార్లమెంట్, అసెంబ్లీ ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించారు.

కౌంటింగ్ పై అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా 'పోస్టల్ బ్యాలెట్ పేపర్ల' లెక్కింపు జరుగుతుందని, కౌంటింగ్ రోజు జరిగే సంఘటనల క్రమాన్ని వివరించారు. అందుకు తగ్గట్టుగా ఈ ప్రక్రియ కోసం సమగ్రంగా సన్నద్ధం కావాలని అన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్లకు నమ్మకం కలిగించే వరకూ ఓపికగా ఉండాలన్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ అవగాహన కల్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, మాస్టర్ ట్రైనర్లు కిరణ్, ఎన్.బాలాజీ, మెప్మా పిడి కిరణ్ కుమార్, శేష గిరి, జిల్లా వ్యాప్తంగా 350 మంది వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

రేపు కమలానంద భారతి స్వామి ప్రసంగం

విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు, విజయవా డకు చెందిన శ్రీ భువ నేశ్వరి పీఠం అధిపతి శ్రీ కమలానంద భార తి స్వామివారు ఆదివా రం ఉదయం శంకర మఠంలో గొప్ప ఆధ్యా త్మిక ప్రసంగం చేయ బోతున్నట్లు నిర్వహణ కమిటీ శక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేసింది. "దేవా లయం కేంద్రంగా ధార్మిక, సామాజిక కార్యక్రమ నిర్వహణ" అనే అంశంపై దేవాలయాల ద్వారా సమాజానికి జరగవలసిన సేవలు, దేవాలయాలలో ఆచరించవలసిన విధులు, విధానాలు, ఆచారాలు వంటి విషయాలను స్వామివారు విపులీకరిస్తారు. ప్రైవేట్ దేవాలయాల కమిటీల నిర్వాహకులు, అర్చకులు, ఆధ్యాత్మిక రంగంలో ఉన్నవారిని ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఉదయం 9 గంటలకు సభ ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటకు ముగుస్తుందని నిర్వాహకులు ఆ ప్రకటనలో తెలిపారు.

అణువణువునా సిసి కెమారాల నిఘా

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని సూచించారు. ఇప్పటికే సంబంధిత అధికారులందరికీ కౌంటింగ్ పై అవగాహన కల్పించామని, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు, మైక్రో అబ్జర్వర్లను కేటాయించి శిక్షణలు ఇస్తున్నామని, వారికి పూర్తి అవగాహన కల్పించి కౌంటింగ్ లో ఖచ్చితత్వాని, పారదర్శకత్వాని పాటిస్తామని కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా కౌంటింగ్ జరిగే కళాశాల ప్రాంతం బహిరంగ రహదారి ఉన్నందున మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న భవనంలో మీడియా కేంద్రం ఏర్పాటుకు రూములను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. ఎస్పి తుహిన్ సిన్హా మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూముల భద్రతకు 75మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నామని, రంపచోడవరం కేంద్రం వద్ద డిఎస్పి ర్యాంకు అధికారి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కౌంటింగ్ కు మూడంచెల సెక్యూరిటీ ఏర్పాటు చేసామని, స్థానిక పోలీసు, ఎపిఎస్పి తో బాటు కేంద్ర పోలీసు వ్యవస్థ ఉంటుందని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి లోనికి పంపించటం జరుగుతుందని, మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ డివైస్ లు లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేసారు. నిరంతరం వాహన తనిఖీలు కూడా చేయడం జరుగుతుందన్నారు.

అంతకు ముందు పాడేరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జేసి భావన వశిష్ట్, అరకు వ్యాలీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ వేరువేరుగా స్ట్రాంగ్ రూములను సందర్శించి లాగ్ బుక్ లో సంతకాలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పద్మావతి, గిరిజన సంక్షేమ ఇఇ డివిఆర్ ఎం రాజు, డిఇఇ అనుదీప్, స్థానిక తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీరింగ్ కళాశాల (పరీక్షా కేంద్రం కోడ్ - 2502), డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రక్కన ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (పరీక్షా కేంద్రం కోడ్ - 2819), నరసన్నపేట మారుతీ నగర్ గొట్టేపల్లి కోర్ టెక్నాలజీస్ (పరీక్షా కేంద్రం కోడ్ - 38141), టెక్కలి కె కొత్తూరు ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (పరీక్షా కేంద్రం కోడ్ - 1283) కళాశాలలో జిల్లాలో 830 మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. వీరి కోసం పై కళాశాలల్లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 7:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 8:30 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే జిల్లాలోని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలోని జెరాక్స్, నెట్ సెంటర్లను మూసి వేయాలని తహసీల్దార్ లకు ఆదేశించారు. అలాగే సెల్ ఫోన్స్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. విద్యుత్ అంతరాయము లేకుండా ఎపిఇపిడిసిఎల్ చూడాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రతినిధులకు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్షన్ ఆఫీసర్ ఎం. బాలరాజు, సహాయ సెక్షన్ ఆఫీసర్ పి. పద్మప్రియా, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, లావేరు తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎచ్చెర్ల తహసీల్దార్ వి.శ్యాంకుమార్, టెక్కలి, నరసన్నపేట తహసీల్దార్లు. ఎస్.పి కార్యాలయ ప్రతినిధి ఎస్ఐ నారాయణ రావు, శివాని, వెంకటేశ్వర, కోర్ టెక్నాలజీస్, ఐతం ఇంజనీరింగ్ కళాశాల, ప్రతినిధులు వైద్య ఆరోగ్య శాఖ, ఎపిఇపిడిసిఎల్ ప్రతినిధులు, హెచ్ సెక్షన్ సూపరెంట్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల ముందే ఏర్పాట్లు పూర్తికావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ అండ్ బి, జెఎన్‌టియులో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు ఏర్పాట్లు చేస్తాయన్నారు. జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, మూడు రోజులు ముందుగానే లెక్కింపు గదుల్లో ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆ రోజు ఉదయం 6 గంటలకే సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకుంటారని, వారికి చక్కని అల్పాహారం, భోజన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది గానీ, ఏజెంట్లు గానీ తమకు కేటాయించిన నియోజకవర్గాలకు, కౌంటింగ్ హాళ్లకు సులువుగా చేరుకొనే విధంగా సైన్ బోర్డులు, డైరెక్షన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలవద్ద పటిష్టమైన బారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతీ గదిలో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్, ఫ్యాన్లు, కూలర్లు, ఫర్నీచర్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జెనరేటర్‌ను కూడా సిద్ధంగా ఉంచాలని చెప్పారు. సిబ్బంది, ఏజెంట్లు లోపలికి వెళ్లి రావడానికి వీలుగా బారికేడింగ్, మెష్‌ల ద్వారా వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు చోట్లా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఒక్కో అంబులెన్సును కూడా సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అగ్నిమాపక శకటాలను కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. లెక్కింపు ప్రక్రియ రాత్రి వరకూ కొనసాగితే, ఇబ్బంది పడకుండా బయటా, వెలుపలా తగిన లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. సిబ్బందికి, ఏజెంట్లకు వేర్వేరుగా పార్కింగ్ ప్రదేశాలను నిర్ణయించాలని సూచించారు. బయట ఎండ తగలకుండా అవసరమైన అన్నిచోట్లా టెంట్లు, కుర్చీలు వేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని చెప్పారు. ఏజెంట్లు నగదు చెల్లించి తీసుకొనే విధంగా భోజన కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పాత్రికేయుల కోసం రెండు చోట్లా రెండు మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ లెక్కింపు కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. వీటిని డిపాజిట్ చేయడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైనప్పుడు తమవారికి సమాచారం అందించేందుకు పబ్లిక్ కమ్యూనికేషన్ గదులను ఏర్పాటు చేయాలని, అక్కడ మాత్రమే సెల్‌ఫోన్‌లో మాట్లాడటానికి అనుమతి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, వివిధ విభాగాల నోడల్ అధికారులు, వేదికల ఇన్‌ఛార్జులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కంబోడియా బాధితులకు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆధ్వర్యంలో సైబర్ క్రైం పోలీసులు ఫెడెక్స్ బారిన పడిన ఓ లాజిస్టిక్ యజమానిని కాపాడి పోతుందనుకున్న సొత్తును కాపాడగలిగారు.

వెలుగులోకి కంబోడియా మోసాలు

న్కెజీరియన్లు చ్కెనా వారి సహాయంతో చేస్తున్న సైబర్ నేరాలకు కంబోడియా వేదికైందని తొలుత పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత నిందితుల జాడ తెలుసుకోగలిగారు. ఇలాంటి కేసులో ఇటీవల కొంతమందిని పోలీసులు అరెస్టు కూడా చేశారు. తద్వారా కంబోడియాలో విశాఖ వాసులు పడుతున్న కష్టాల్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల్ని సంప్రదించి, ఆయా విభాగాల సహాయంతో బాధితులకు పోలీసులు విముక్తి కల్పించగలిగారు. ఈ నేపథ్యంలో సీపీ ఆధ్వర్యంలో ఏడు పోలీస్ ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. చివరకు కంబోడియా చెర నుంచి 60మంది విశాఖ పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా విమానంలో శుక్రవారం విశాఖ రాగలిగారు. ఈ సందర్భంగా విశాఖ అంతర్జాతీయ విమానా విమానాశ్రయంలో సీపీ రవిశంకర్‌తో పాటు సైబర్ క్రైం పోలీసులు వారికి స్వాగతం పలికారు. మానవ అక్రమ రవాణాను పోలీసులు ఛేదించారంటూ బాధితులు, వారి తల్లిదండ్రులు విశాఖ పోలీస్ సేవల్ని కొనియాడారు.

కుటమి ఎంపీ అభ్యర్థి
సీ.ఎం రమేష్‌ని కలసిన అయ్యన్న



అనకాపల్లి ప్రతినిధి, మే 24, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నర్సీపట్నం నియోజకవర్గం ఉమ్మడి కుటుంబ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు సీఎం రమేష్ ఆహ్వానం మేరకు అనకాపల్లి ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు ఎంపీ అభ్యర్థి కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ అయ్యన్న గెలుపు మీద ధీమా వ్యక్తం చేస్తూ ముందస్తుగా శుభాభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.ఇరువురు నాయకులు ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సరళి గురించి చర్చించిన అనంతరం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ శ్రీ పీలా గోవింద్ పాల్గొన్నారు.

పట్టపగలు బండిఆపి చోరి

- తోటపల్లి బోట్ షికారు వద్ద సంఘటన
- భయాందోళనలో వాహన చోదకులు

గరుగుబిల్లి, మే 24, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు బోటు షికారు పరిసరాల్లో శుక్రవారం ఉదయం దాదాపు 7:30 గంటల సమయంలో దలాయివలస గ్రామానికి చెందిన ఎస్ నారాయణరావు ద్విచక్ర వాహనముపై తోటపల్లి వైపు వెళుతుండగా గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు బండిని ఆపితాళాలు తీసుకుని ఆయన మెడలో ఉన్న దాదాపు రెండున్నర పొలాల బంగారు గొలుసును ఎత్తు కెళ్లారు. బాధితుడు నారాయణ రావు తెలిపిన వివరాలు ప్రకారం తోటపల్లి వైపు వెళుతుండగా బోటు షికారు సమీపంలో ముందు నుండి ఇద్దరు ,వెనుక నుండి ఇద్దరు వ్యక్తులు బండిని ఆపి తాళం తీసుకుని మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లా రన్నారు. ఈహ తాత్ పరిమా నానికి గురైన నారాయణరావు కేకలు వేసినప్పటికి అందు బాటులో ఎవరు లేరని తెలిపారు. అప్పటికే మెడలోని గొలుసును లాక్కొని నలుగురు వ్యక్తులు ఉడాయించారన్నా రు. ఈమేరకు సంఘటన గురించి స్థానిక పోలీసులకు తెలియ జేసిన మీదట గాలింపు చర్యలు చేపట్టారు. పట్టపగలు ఈసంఘటన జరగడం పట్ల పలువురు భయాం దోళనలు వ్యక్తం చేస్తున్నారు.

భీమిలి యోగ సెంటర్లో వేసవి
శిక్షణ శిబిరం ముగింపు

భీమునిపట్నం, మే 24, మేజర్‌న్యూస్: భీమిలి యోగ సెంటర్లో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభకు ముఖ్యఅతిథిగా జీవీఎంసీ ఏ. సి. పి. శ్రీనివాస రావు హాజరయ్యారు. యోగ సెంటర్ అధినేత వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో ఏ. సి. పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల మంచి భవిష్యత్తు కు తల్లిదండ్రులు మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. పిల్లల 15 రోజులు శిక్షణ వారి జీవితానికి మలుపు లాంటిదని అన్నారు. భీమిలి యోగ సెంటర్ చేస్తున్న సేవలు సమాజం మంచి మార్గంలో నడిపిస్తుంది అన్నారు. శిబిరం ఇంచార్జ్ ఈశ్వరరావు ప్రతిరోజు కల్పించిన శిక్షణ తరగతులు ఎలా నిర్వహించారో వివరించారు. శిక్షణ పొందిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమం లో యోగాచారి వెంకట రావు, నాగిరెడ్డి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్లపై కలకత్తా
హైకోర్టు తీర్పు హర్షణీయం

అనకాపల్లి, మే 24, మేజర్‌న్యూస్: ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ చెల్లదంటూ కలకత్తా హైకోర్టు తీర్పును ఇవ్వడంపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఓ బి సి మోర్చ జిల్లా అధ్యక్షులు కంచిపాటి వెంకట సన్యాసిరావు అధ్యక్షతన అనకాపల్లి జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావు అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించింది కానీ మత ప్రాతిపదికన కాదని అన్నారు. బిజెపి పార్టీ మత రిజర్వేషన్ లను ఎప్పటినుంచో వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలను ఆకట్టుకోవాలని మత రిజర్వేషన్లకు పాల్పడటం తగదన్నారు. అలాంటి వారికి కలకత్తా హైకోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు. ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కంచిపాటి వెంకట సన్యాసిరావు, రాష్ట్ర ఓబీసీ మోర్చ సెక్రెటరీ కర్రి రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ యర్రా అచ్చం నాయుడు, ఓబీసీ మండల అధ్యక్షులు కోసూరి మోహన్ రావు, బిజెపి నాయకులు కొండబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

శాంతికి మారుపేరుగా ఖ్యాతికి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సంయమనం పాటించి శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. గెలుపు ఓటములు సాధారణమన్నారు వీటి కోసం శాంతియుతంగా ఉన్న గ్రామాలలో వర్గ పోరాటాలు కు తావు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేసు నమోదైన వారి భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. డి.ఎస్.పి అప్పలరాజు మాట్లాడుతూ జూన్ ఆరో తారీకు వరకు జిల్లాలో సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించమన్నారు. బాణాసంచా కాల్పులు కూడా పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు వీటి కి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు . కౌంటింగ్ ఏజెంట్లుగా నియమకం కాబడిన నాయకులు పోలీసు వారు సూచించిన నిబంధనలు పాటించాలని కోరారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువం టి మొబైల్ ఫోన్, కాగితం, పెన్ను, డిజిటల్ చేతి గడియారం, కాలిక్యులేటర్ వంటి డిజిటల

హై స్కూల్ ప్లస్‌కు ముమ్మరంగ అడ్మిషన్ల క్యాంపెయిన్

రామభద్రపురం, మే 24, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్లస్ గా ఉన్నతీకరించబడినదని ఇందుకోసం ఇంటర్మీడియట్ కొరకు విద్యార్థులను కళాశాల స్థాయికి చేర్చడానికి బొమ్మ రంగా ఉపాధ్యాయ బృందం చుట్టుపక్కల గ్రామాలకు బృందాలుగా విద్యార్థుల ఇండ్లను సందర్శించి ఇంటర్మీడియట్‌కు అడ్మిషన్లు తీసుకుంటు న్నామని, ప్రధానోపాధ్యాయులు కే కామేశ్వరరావుతెలియజేశారు. మంచి సదుపాయాలు, పియమ్ పథకం కింద ఆట స్థలం ,ఒక లేబరేటరీ మంజూరైని, అలాగే కళాశాల స్థాయికి ఎంపీసీ గ్రూప్, సీఈసీ గ్రూపులను ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు. ఈ బృంద పర్యటనలో భాగంగా నాయుడు వలస, పాలవలస, ఎస్ చింతలవలస గ్రామాలను ఉపాధ్యాయ బృందం కె. దాలినాయుడు, ఎస్.డి. ప్రసాద్, రాజేశ్వరి బయలుదేరి కొన్ని అడ్మిషన్స్ తీసుకువచ్చారని హెచ్ఎం తెలిపారు. ఇందుకు ఒక షెడ్యూల్ను తయారు చేసినట్టు కె కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

విజయనగర్ బయోటెక్ పరిశ్రమ అధినేత ఇక లేరు



పూసపాటిరేగ, మే 24, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పెర్ల విజయనగర్ బయోటెక్ పరిశ్రమ వ్యవస్థాపకులు, పరిశ్రమ అధినేత అయిన దాట్ల రంగరాజు శుక్రవారం తుది శ్వాస విడిచారు.మొక్కజొన్న సాగు అధికంగా ఉన్న పరిసర ప్రాంతాల్లో రైతులను కలిసి 2005లో పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. పరిశ్రమ ఏర్పాటు వల్ల పరిసర గ్రామాల వారికి ఎంతోమందికి ఉపాధి కల్పించారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు దేవాలయాల నిర్మాణాల కోసం కూడా ప్రత్యేక ఆర్థిక సాయం చేస్తూ తన దార్శనికతను చాటుకున్నారు. రంగరాజు ఇక లేరని సమాచారం తెలియడంతో పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

పచ్చిరొట్ట పైర్లతో భూసారం

శృంగవరపుకోట, మే 24, మేజర్‌న్యూస్: పచ్చిరొట్ట పైర్లతో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని సంత గౌరమ్మపేట, వినాయక పల్లి గ్రామాలలో పచ్చిరొట్ట విత్తనాల తో పాటు నవధాన్యాలు, అపరాల విత్తనాలను శుక్రవారం రైతులకు పంపిణీ చేశా రు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. భూసారాన్ని పెంచేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట పైర్లైనటువంటి జనుము, జీలిగ, పీళ్లి పెసర మొదలైన పచ్చిరొట్ట విత్తనాలు మరియు నవధాన్యాలు, అపరాల విత్తనాలను పంపిణీ చేశామని ఇవి వరి పంట విత్తడానికి ముందుగా వేసుకొని భూములో కలియుదు న్నాలని తద్వారా భూసారం తిరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రవి, జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య గీతాలపై శిక్షణకు గిరిబాబు

మాడుగుల, మే 24, మేజర్‌న్యూస్: విశాఖపట్నం కూర్మన్నపాలెంలో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గీతాచార్య భక్తి గీతాంజలి ఆధ్వర్యంలో అన్నమాచార్య సం కీర్తన యజ్ఞం నిర్వహించారు. అన్నమాచార్య గీతాలపై ఆధ్యాత్మికవేత్త కొండవీటి జ్యోతిర్మయి నిర్వహించిన శిక్షణా శిబిరంలో మాడుగులకు చెందిన ఉపాధ్యాయులు గన్నంరాజు సుబ్బారావు తనయుడు గన్నంరాజు గిరిబాబు ఐదు రోజుల పాటు వ్యా ఖ్యాత, పర్యవేక్షకునిగా వ్యవహరించారు. గిరిబాబు సేవలకు మెచ్చిన నిర్వాహక సంఘ ఆధ్వర్యంలో కొండవీటి జ్యోతిర్మయి దుశ్శాలువాతో సత్కరించారు.

జూన్ 1న మండల సర్వసభ్య సమావేశం

మాడుగుల, మే 24, మేజర్‌న్యూస్: మాడుగుల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జూన్ ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్. కాళీ ప్రసాదరావు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో ఈ సమావేశంలో ఎటువంటి తీర్మానాలు ఉండవని స్పష్టం చేశారు. ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అధ్యక్షతన జరిగే సమావేశానికి సర్పం చ్లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

సమయపాలన పాటించి
సరైన వేతనం పొందండి

- ఉపాధిహామీ పథకం ఏపీడి గుంట్రెడ్డి శ్రీహరిరావు వెల్లడి
- వేతనదారులకు తగు సూచ నలు అందజేసిన ఏపీడి శ్రీహరిరావు
- వేతన దారుల మస్తర్లు పరిశీలించిన ఏపీడి

గరుగుబిల్లి, మే 24, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు సమయపాలన పాటించి సరైన వేతనం పొందాలని పార్వతీపురం మన్యంజిల్లా డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గుంట్రెడ్డి శ్రీహరిరావు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర, కొంకడివరం, గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను శు క్రవారం పరిశీలించారు. ఈసందర్భ ముగా పనుల్లో పాల్గొన్న వేతనదారులకు సంబంధించిన మస్తర్లును పరిశీలించడంతో పాటు తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఏపీడి శ్రీహరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల గరిష్ట వేతనం 300 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. మస్తర్లు నిర్వహణ, పనులకు వచ్చే వేతన దారుల హాజరును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో వేతన దారులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలవరకు , అదేవిధంగా మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పనుల్లో పాల్గొ నాలని పేర్కొన్నారు. పనులు జరిగిన ప్రదేశంలో స్థానికంగా లభ్యమైన వనరులను సమ కూర్చుకుని టెంట్ లను వేసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొనే వేతన దారులు వడదెబ్బకు గురికాకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసు కోవాలని తెలియ జేశారు. ఈపరిశీలనలో క్షేత్ర సహాయకులు టి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆడవరం పాఠశాలలో ఆరోగ్యంపై శ్రద్ధ కార్యక్రమం

శ్రీకాకుళం, మే 24, మేజర్‌న్యూస్: గార మండలం ఆడవరం ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్, సభ్యులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో "వేసవి వినోదం" పేరిట వేసవి సెలవులు ఇచ్చినప్పటినుంచి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం గంట సేపు ఒక్కొక్క అంశం పైన కథలు చదివించడం, రాయించడం, పద్యాలు నేర్పించడం, ఎక్కాలు నేర్పిం చడం, ముందు తరగతుల పాఠ్యాంశాలను చదివించడం, డాన్స్ నేర్పించడం, జాన పద గేయాలు, దేశభక్తి గేయాలు విద్యార్థులచే నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగాశు క్రవారం ఉదయం విద్యార్థులతో ఆరోగ్యం పై శ్రద్ధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటి లో ఉండి చదువు కోవాలని, ఎండలో తీరగకూడదని, సాయంత్రం పూట మాత్రమే ఆడు కోవాలని విద్యార్థుల కు భోదించారు. అదేవిధంగా 1వ తరగతి లో ఇద్దరు విద్యార్థుల ను చేర్పించాడానికి క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సహాయ ఉపాధ్యా యులు సోనిమి పాపారావు, విద్యార్థులు భరత్, జతిన్, యస్మిత, యోదా,అక్షిత, కేసిని, ముంత తనుజ, అఖిల్, మేఘన, మనస్వి,, భరత్, నిఖిల్, విజయ రాజు, భరత్, తుతా అఖిల్, యోదా, చార్మిల్ మేఘన,, శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులంతా బడిబాట పట్టేలా ఇంటింటి సర్వే

రామభద్రపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో దివ్యాంగులను బడిబాట పట్టించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్ట్ అధికారి ప్రేమ్ కుమార్ ఆదేశాలతో మండల విద్యా శాఖధికారులు తిరుమల ప్రసాద్,పెంటయ్య పర్యవేక్షణలో చదువులకు దూరంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపడుతున్నారు. ఇప్పటివరకు పాఠశాలల్లో చేరని దివ్యాంగులు,వారితోపాటు మధ్యలో విద్యకు దూరమైన వారి వివరాలు సేకరిస్తున్నారు.చదువు వల్ల ప్రయోజనాలు, దివ్యాంగుల సంక్షేమానికి అమలవు తున్న రాయితీలు, సదుపాయాల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ఈ సర్వేతో ఇప్పటికే కొందరు బడుల్లో చేరేందుకు ముందుకు వచ్చా రని ఐఈఆర్పీ చింతల.రాజేశ్వరి, తెజేశ్వరి చెబుతున్నారు.సాధారణ విద్యార్థులతో సమానంగా దివ్యాంగులకు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. వీటిపై అవగాహన లేక ఇప్పటికీ అనేకమంది తల్లిదండ్రులు వీటిప్రయోజనాలు పొందలేకపోతున్నారు. వైకల్యంతో పుటిన తమ పిల్లల ఖర్మ ఇంతేనంటూ ఊర కుండిపోతున్నారు. దీనివల్ల ఆ పిల్లల్లో వైక ల్యానికి తోడు విద్యాబుద్ధులు లోపించి ఇళ్ల లోనే మగ్గిపోతున్నారు. ఇప్పుడు ఇలాంటి వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఇంటింటి సర్వేకు సహిత విద్య అధికారులు విస్తృత ఏర్పాటు చేశారు. ఈనెల ఒకటో తేదీ నుంచే ఇది ప్రారంభమైంది. ప్రస్తుత వేసవి సెలవుల సమయాన్ని దీని నిమిత్తం దివ్యాంగులు బడి బాట పట్టేలా వినియోగిస్తున్నారు. పాఠశాలలు తెరిచే నాటికి గుర్తించిన అందరినీ బడుల్లో చేర్చడానికి వీలుగా కార్యా చరణను సిద్ధం చేశారు. ప్రత్యేక అవసరాల పిల్లలను బడుల్లో చేర్పించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఐఈఆర్పీ రాజేశ్వరి తెలిపారు రిచదువు కునే దివ్యాంగులకు ఉచితంగా

ఉపకరణాలు మంజూ రవుతాయి. పాఠశాలలో చేరేవారికి ప్రతినెలా రూ.300 చొప్పున రవాణా భత్యాన్ని చెల్లిస్తారు. వినికిడి,దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా ట్యాబ్లు అందజేస్తారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థు లకు జాతీయ ఉపకార వేతనం కింద ఏడాదికి రూ.9 వేల నుంచి రూ.11 వేలవరకు అందుతుంది. బాగా రాణించేవారికి ఉన్నత విద్య, ఉపాధికి అవకాశాలు ఉన్నాయి. వైకల్యం శాతం అధికంగా ఉన్న వారికి సదరం ధ్రువపత్రంతో పింఛను లభిస్తుంది. బస్సులు, రైలులో ప్రయాణానికి పాస్ సదు పాయం వర్తిస్తుంది. పాఠశాలకు రాలేని వారి ఇళ్లకే ఉపాధ్యాయులు వచ్చి అవసరమైన బోధనతో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఇలాంటి వారికి పాఠశాలకు వచ్చినట్లే హాజరు నమోదవుతుంది.పబ్లిక్ పరీక్షలలో 10 మార్కులకే ఉత్తీర్ణత, సహాయకులతో పరీక్ష రాసే అవకాశం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

చిత్రకళలో సృజనాత్మకత ఆయన సొంతం

పలు చిత్రకళలతో పురస్కారాలను సొంతం చేసుకున్న అప్పలరాజు

పూసపాటిరేగ, మే 24, మేజర్‌న్యూస్: ఆయన ఒక సాధారణ సాధారణ కుటుంబంలో జీవనం సాగిస్తూ కష్టపడి చదివి, డిగ్రీ స్థాయిలోనే పలు సృజనాత్మకమైన చిత్రాలకు జీవం పోశారు. ఓవైపు చిత్రకళ ప్రదర్శనలో అద్భుతాలను సాగిస్తూనే మరోవైపు రాజకీయరంగంలోనూ, సేవా కార్యక్రమాల్లోనూ తన దార్శకనిత ప్రదర్శిస్తూ పలు పురస్కారాలను ఆయన సొంతం చేసుకున్నారు. ఆయనే పూసపాటిరేగ మండలంలోని చోడమ్మ అగ్రహారం పంచాయతీ గైతల చోడవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్ల అప్పలరాజు.ఓ సాధారణ కుటుంబంలో జీవనం సాగిస్తున్న అప్పలరాజు వాళ్ళు డిగ్రీలతోపాటు న్యాయవాద పట్టాను కూడా తీసుకున్నప్పటికీ వృత్తిపరంగా క్రాఫ్ట్ ఉపాధ్యాయునిగా అవకాశం వచ్చినప్పటికీ వాటిని అన్నింటినీ వదులుకొని సామాజిక సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. యువకుడిగా ఉన్న సమయంలోనే పంచాయతీ సర్పంచిగా అవకాశం వచ్చిన అప్పలరాజుకు పంచాయతీని పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడంతో పలువురు మన్ననలను కూడా పొందారు. అదే సమయంలో ఆయన చిత్రకళను తన మానస పుత్రికగా భావించి తన నైపుణ్యంతో ఇసుక రేణువులు, నైలాన్ త్రెడ్లతో కూడిన చిన్నపాటి దారాలతో చిత్రాలను తయారు చేస్తూ వాటికి జీవం పోశారు. ఇలా 150 పైగా అపురూప చిత్రాలను తీర్చిదిద్దుతూ తన కళా నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించడంతో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు తాను చిత్రించిన చిత్రాలకు పలు పురస్కారాలను కూడా దక్కించుకున్నారు. పలు ఆధ్యాత్మిక చిత్రాలతో పాటు ప్రకృతి మైమరిపించే చిత్రాలను కూడా తయారు చేయడంలో ఆయన అంది వేసిన చేయగా పలువురు నుంచి ప్రశంసలను కూడా అందుకుంటున్నారు.

వెబ్‌సైట్‌లో కొండదొరలను తొలగించడం దుర్మార్గం

అరకులోయ, మే 24, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోర్టల్ వెబ్ సైట్ లో నుంచి కొండదొర కులస్తులను తొలగించడం దుర్మార్గమని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ పేర్కొన్నారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సచివాలయ ఏపీ సేవ పోర్టల్ వెబ్సైట్లో కొండదొర తెగలను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. గత మూడు నెలల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కొండదొర కులస్తులను వెబ్ సైట్లో నుంచి తొలగిం చడం పట్ల కుల ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు ఆ కులస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు చెప్పారు. విద్యాభ్యాసం, ఉద్యోగాల కోసం దం ఖాస్తులు చేసుకునేందుకు, ఇతర అవసరాలకు ఉప యోగించుకునేందుకుగాను కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి కావడంతో కొండదొర తెగలకు చెందిన గిరిజనులు మండల రెవెన్యూ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు, ఆధార్ సెంటర్ల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశా లలు, కళాశాలలలో చేరేందుకు కులానికి సంబంధిం చిన ధ్రువ పత్రాలు అత్యవసరమని, దీంతో విద్యార్థినీ, విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు లభ్యం కాక ఆందోళన చెందు తున్నారని వారు వాపోయారు. కొండదొర తెగల నిరు ద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థు లు, ఇతరులు కుల ధ్రువీ కరణ పత్రాల కోసం నానా అవస్థలు పడుతు న్నప్పటికీ ప్రభుత్వ ఉన్నతాధికారు లు, పాలకులు, కొండదొర తెగకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, కొండదొర సేవా సంస్థల ప్రతిని ధులు, కొండదొర కులస్తుల పెద్దలు ఇంతవరకు స్పం దించకపోవడం బాధాకరమని వారు విచారం వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో చదివేందుకు ఉత్సాహం చూపుతున్న విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్న గిరిజన యువతీ, యువకులు రోజురోజుకు ఎదుర్కొం టున్న ఇబ్బందులను గుర్తించి ఆదివాసీ గిరిజన సం ఘం ముందుకు వచ్చి వెబ్సైట్లో కొండదొర కుల స్తులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నట్టు వారు తెలిపారు. ప్రభుత్వ పోర్టల్ వెబ్సైట్లో నుంచి తొలగించిన కొండదొర తెగలను పునరుద్ధరించకపోతే ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని కిల్లో. సురేంద్ర, పొద్దు.బాలదేవ్ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల శాఖ నాయకులు జి. బుజ్జిబాబు పి.రామన్న, సుంకం మెట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ చినబాబు, మాజీ ఎంపీటీసీ బురిడి.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఆధార్ కార్డు తప్పనిసరి

వైద్యాధికారిణిలు పరిమళ, నందిని

సంతబొమ్మాళి, మే 24, మేజర్‌న్యూస్: పేదలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక చర్యలు చేపట్టారని నౌపడ వైద్యాధికారిణిలు డాక్టర్ పరిమళ, నందిని పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇకపై ప్రైవేటు ఆసుపత్రులు మాదిరిగానే ప్రభుత్వ ఆసుపత్రిలోనూ రోగుల చికిత్సకు సంబంధించిన ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈ హెచ్ ఆర్) ఆధార్ కార్డు ద్వారా రికార్డు చేయబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు తో పాటు ఓటిపి కోసం ఫోను కూడా తీసుకురావాలని వారు కోరారు. దీనివల్ల అవుట్ పేషెంట్ గత చికిత్స కు సంబంధించిన పత్రాలు లేకుండా నౌపడ ఆసుపత్రి తో పాటు వేరే ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనైనా పత్రాలు లేకుండా ఆధార్ తో వివరాలు చూడవచ్చని తెలిపారు. ఈ విధానంలో ట్రీట్మెంట్ కోసం ఓపి విభాగానికి వచ్చే పేషెంట్ల నుంచి ఆధార్ కార్డు కు ఫోన్ నెంబర్ లింక్ అయి ఉంటే రోగికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి పేషెంట్ డాక్టర్ వద్దకు వెళ్తే పరీక్షించి మెడిసిన్ రాస్తారని తెలిపారు. ఇలా ఆధార్ నమోదు చేయడం ద్వారా రోగి రాష్ట్రంలో మరి ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే గతంలో అతనికి చేసిన ట్రీట్మెంట్ రాసిన మందులు, చేసిన టెస్టులు వివరాలు పత్రలతో సంబంధం లేకుండా ఆధార్ కార్డు నెంబర్ ఎంటర్ చేయగానే వస్తాయని పేర్కొన్నారు. ఈ విషయంపై ఆశా కార్యకర్తలతో ప్రజలకు అవగాహన కల్పించమని అందుకు ప్రతి ఒక్కరూ ఆస్పత్రికి వచ్చే సమయంలో ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకువచ్చి

సహకరించాలని కోరారు. అలాగే తొలిసారి గర్భం దాల్చిన గర్భిణీలు మూడవ నెలలో ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం (పిఎంఎంవివై) ఆసుపత్రి సిబ్బంది వద్ద నమోదు చేసుకోవడంతో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గర్భిణీలకు వారి ఖాతాలలో విడతల వారీగా రూ. 5 వేలు జమ అవుతాయని తెలిపారు.

ప్రోత్సాహంగా ఇచ్చే నగదుతో పౌష్టికాహారం తీసుకుంటే మాత శిశు మరణాలు అరికట్టవచ్చని వారు తెలిపారు. బ్యాంకుకు ఆధార్ కార్డు, ఫోన్ లింక్ లేని వారికి ఈ పథకం కింద వచ్చే ప్రోత్సాహం ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఖాతా తెరచి జమ చేయడం జరుగుతుందని వివరించారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, 104, 108 సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. నౌపడ పిహెచ్సిలో పాము కాటు, కుక్క కాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయన్నారు.

14 కేంద్రాల్లో నేడు డిప్యూటీ డీఈవో పరీక్ష

- ఉదయం 9 నుంచి 11.30 వరకు పరీక్ష
- హాజరుకానున్న 4,498 మంది అభ్యర్థులు
- ఏర్పాట్లపై సమీక్షించిన డీఆర్వో మోహన్ కుమార్

విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈవో పరీక్ష శనివారం జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జరుగుతుంది. ఈ పరీక్షకు మొత్తం 4,498 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఉదయం 9.00 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతందని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను నిర్వహించాలని చెప్పారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించాలని, ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేందుకు పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని సమావేశంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు. సమావేశంలో ఎగ్జామినేషన్ సూపరింటెండెంట్ రవి, ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ ప్రింట్స్ ఎక్స్ పో

విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: హ్యాండ్ లూమ్ ఇండియా ఎక్స్ పో వారు విశాఖపట్నం లోని హెూటల్ గ్రీన్ పార్క్ , వాల్తేరు మెయిన్ రోడ్ నందు మే నెల 24 వతేదీ నుంచి 28 వ తేదీ వరకు 5 రోజులు పాటు పలు రంగులు, డిజైన్స్ వస్త్రాలు, ఉపకరణాలు విస్తృత శ్రేణిలో ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ ఎక్స్ పో నందు షాపర్స్ తమకు కావలసిన వివిధ రకాల చీరలు, సల్వార్లు, టాప్స్, లెనిన్ తో సహా సంస్కృతి సంప్రదాయతలను ప్రతిబింబించు వస్త్రాలను కొనుగోలుచేయవచ్చునన్నారు. ఈ ఎక్స్ పో నందలి విభిన్న స్టాల్స్ వద్ద విస్తృతమైన అద్దకం, ప్రింటెడ్, లేదా ఎంబ్రాయిడరీ, పోచంపల్లి కలంకారి చీరలు నుండి సాంప్రదాయ కోల్ కతా లేదా భాగల్పురి ప్రింట్లు, లక్నో చికాన్ వర్క్ బనారస్ పట్టు చీరలు వంటివి ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు.

పంచాంగకర్తకు ఘనసన్మానం

సన్మానించిన ప్రముఖ యజ్ఞ యాగకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి



గరుగుబిల్లి, మే 24, మేజర్‌న్యూస్: శ్రీకాకుళంజిల్లా సరుబుజ్జిలి మండలం కొండవలసకు చెందిన పంచాంగకర్త మావుడూరు సుబ్రహ్మణ్యశర్మను ప్రముఖ యజ్ఞ యాగకర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మ యాజి ఘనంగా సన్మానించారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో దృగనిత పంచాంగకర్త సుబ్రహ్మణ్యశర్మకు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి మాట్లా డుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో సూర్యసిద్ధాంతం ఆధా రంగా సుబ్రహ్మణ్యశర్మ పంచాంగం తయారు చేయడంపట్ల అభినందించారు. సన్మాన గ్రహీత మరియు దృగ్గనిత పంచాంగకర్త మావుడూరు సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ సూర్యసిద్ధాంతం ఆధారంగా పంచాంగం తయారు చేయడం జరిగిందన్నారు.

రెండు తులాల బంగారు తాడు
చోరీ చేసిన మాజీ గ్రామ వాలంటీర్

బాడంగి, మే 24, మేజర్‌న్యూస్: మండలంలోని ముగడ గ్రామంలో మాజీ గ్రామ వాలంటీర్ యామలి స్వాతి ఈనెల 22వ తేదీన వృద్ధాప్య పెన్షన్ ఇస్తా అని ఐరిష్ తీసుకోవాలని మభ్యపెట్టి మత్స అచ్చెమ్మ అను వృద్ధురాలి మెడలోని బంగారు తాడును సుమారుగా 2 తులాలు గలది దొంగిలించినట్టుగా వృద్ధురాలి కుమారుడు మత్స రామారావు ఇచ్చిన పిర్యాదు మేరకు బాడంగి ఎస్ ఐ ఆర్. జయంతి కేసు నమోదు చేసి శుక్రవారం సదరు ముద్దాయిని రిమాండ్ నిమిత్తం శ్రీ ఏ జె ఎఫ్ సి ఎమ్ కోర్టునకు పంపించినట్లు ఆమె తెలిపారు.

శునకాన్ని కాపాడి మానవత్వం
చాటుకున్న మున్సిపల్ కార్మికులు

బొబ్బిలి, మే 24, మేజర్‌న్యూస్: శునకాన్ని కాపాడి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక శ్రీ కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం చిన్న రంధ్రం నుంచి శునకం మురుగునీటి కాలువలోకి వెళ్లి బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. దీనిని గమనించిన పారిశుద్ధ్య కార్మికులు కాలువపై సిమెంట్ పలకలు తొలగించి శునకాన్ని కాపాడారు. శు నకాన్ని కాపాడడంతో పారిశుద్ధ్య కార్మికులను ప్రజలు అభినందించారు.

ఖరీఫ్ సీజన్‌కు వరివిత్తనాలు పంపిణీకి చర్యలు

- మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి విజయభారతి
- ప్రభుత్వం ధర నిర్ణయించిన అనంతరం పంపిణీ ప్రారంభం

గరుగుబిల్లి, మే 24, మేజర్‌న్యూస్: ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవసరమైన వరి విత్తనాలను పంపిణీ చేసేందుకు తగు చర్యలు చేపడు తున

బైక్‌పై నుంచి పడి యువతి మృతి

అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో దుప్పుతూరు సమీపంలో ఉన్న బ్రాండిక్స్ గేటు ఎదురుగా ఉన్న పూడిమడక బిటి రోడ్డు పై గురువారం రాత్రి సమయంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పై పడి యువతి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది దీని పై స్థానిక పోలీసులు సిఐ ఎమ్ బుచ్చి రాజు, ఎస్ ఐ నారాయణరావు కేసు విచారణ చేపట్టారు.

సత్యసాయి అచ్చుత్ శర్మ పుట్టిన రోజు

సందర్భంగా మజ్జిగ పంపిణీ

అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రములో అచ్చుతాపురంలో చలివేంద్రం వద్ద 24వ దాత ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరి ధర్మ శాస్త్ర దేవాలయం అర్చకులు ఎమ్ ఎమ్ శర్మ మానవుడు మావుదూరి సత్య సాయి అచ్చుత్ శర్మ పుట్టిన రోజు సందర్భంగా ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల ఉపసహనం కోసం ప్రజలు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బాబోయ్ పిక్కలు పికేస్తున్నా

వీధి కుక్కల సంచారంతో జనం బెంబేలు

చోడపల్లిలో గుంపుగా సంచరిస్తున్న శునకాలు

అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో వీధి కుక్కలు శ్వేహారా విహారం చేస్తున్నాయి వీధులు ల్లో రహదారుల్లో గుంపులుగా తిరగడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే ప్రజలు హడిలోపోతున్నారు శునకాలు నియంత్రణకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడంతో సునకాల సంతతి రోజురోజుకు పెరిగిపోతుందని చోడపల్లి గ్రామస్తులు వాపోతున్నారు ముఖ్యంగా రహదారులుపై తిష్టవేసి ద్విచక్ర వాహనదారులును వెంబడించడంతో రోజుకు రెండు నుంచి మూడు ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి యాక్సిడెంట్ కు గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి శునకాలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దేవరాపల్లిలో భారీగా వాహనాలు సీజ్

దేవరాపల్లి, మే 24, మేజర్‌న్యూస్: మండల కేంద్రం దేవరాపల్లిలో పోలీసులు కార్డాన్ సర్చ్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక దాడులు నిర్వహించి ఎటువంటి రికార్డులు లేని 57 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు శుక్రవారం స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ వాహనాలకు సంబంధించిన రికార్డులను చూపించి వాహన యజమానులు తమ వాహనాలను తీసుకు వెళ్లవచ్చని ఎస్ఐ.డి.నాగేంద్ర తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో పాటు అధిక సంఖ్యలో పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

జోనల్ మేలిరియా అధికారి గ్రామాలు పర్యటన

అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో జోనల్ మలేరియా అధికారి డా ఎం. శాంతి ప్రభ అనకాపల్లి జిల్లా లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి,జిల్లాలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభల కుండా,తగ్గు ముఖం పట్టే విధంగా సిబ్బంది అప్రమత్తంగా వుండి , పని చేయాలని ఆదేశాలనుజారీ చేశారు.శుక్రవారం సబ్బవరం, రాంబిల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి,ల్యాబ్ రికార్డ్స్ పరిశీలించారు.

దేవరాపల్లిలో చెరుకు తోట దగ్ధం

దేవరాపల్లి, మే 24, మేజర్‌న్యూస్: దేవరాపల్లి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో కొల్లి దొంగబాబు కు చెరుకు తోట దగ్ధమై రైతుకు తీవ్ర నష్టం జరిగింది. వివరాలు ఈలా ఉన్నాయి దేవరాపల్లికి చెందిన కొల్లి దొంగబాబు అనే రైతు కు చెందిన చెరుకు తోట శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది వారి కల్లానికి చెరుకు తోటకి దూరం కావడం తో తెలుసుకోలేని పరిస్థితి ఎదురయ్యింది పూర్తిగా కాలిపోయేవరకు తెలియ కపోవటంతో 50 సెంట్లు వేసిన చెరుకు తోట పూర్తిగా కాళీ బూడిదయ్యింది దీంతో రైతు కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు గత ఏడాది ఇదే చెరుకు తోట లక్ష యాభై వేల రూపాయలు వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు మా పరిస్థితిని వ్యవసాయ అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని రైతు వాపోయాడు.

అక్రమ మట్టి తవ్వకాలు పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు

నక్కపల్లి, మే 24, మేజర్‌న్యూస్: నక్కపల్లి మండలంలోని మెరక ప్రాంతాల్లో పలుచోట్ల చెరువులు ప్రభుత్వ భూములు అడ్డాగా చేసుకొని అటు,ఇటుకు బట్టి వ్యాపారులు, ఇటు లేఔట్ వ్యాపారులు అక్రమంగా మట్టి తవ్వకాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి తవ్వకాలు రాత్రి పగలు అని తేడా లేకుండా జరుగుతున్న ఆయా గ్రామాల్లో రెవిన్యూ అధికారులు గానీ మైనింగ్ అధికారులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని చిన్న దొడ్డుగల్లు రెవిన్యూ పరిధిలో వేంపాడు- చిన్న దొడ్డుగల్లు- కొత్తూరు,ఉద్దండపురం,గుల్లుపాడు రైల్వే స్టేధన్ ,గొదిచెర్ల సమీపంలో శుక్రవారం ప్రత్యేకంగా జెసిబి లతో పంట కాలువ భూముల్లో నుంచి అక్రమంగా మట్టిని పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో తరలించకపోతున్నారు. ఇంత జరుగుతున్న జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని పంట కాలువలు ఈ విధంగా త్రవ్వడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పలువురు వాపోయారు. ప్రధానంగా మండలంలోని గోడిచెర్ల ప్రాంతంలో కూడా ఎక్కువగా ఇటుక బట్టి వ్యాపారులు మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మట్టి వ్యాపారులు రాత్రులనే అడ్డంగా చేసుకొని ఈ త్రవ్వకాలను నిర్వహిస్తున్నారు. మెరక ప్రాంతంలో గుట్టుచప్పుడుగా సాగుతున్న ఈ లేఔట్,ఇటుక బట్టి ఇళ్లకు మట్టి తరలింపు విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.అన్ని తెలిసినా తమకు ఎమి తెలియదు అన్నట్లు మండల రెవెన్యూ అధికారులు,మైనింగ్ అధికారులు,ఇరిగేషన్ అధికారులు,పోలిసు అధికారులు సైతం పట్టించుకోక పోవటం పలు అనుమానాలకు అవకాశం ఉంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాలల క్రీడా మైదానాలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలి

నర్సీపట్నం ఆర్డిఓకు వినతి పత్రం

నర్సీపట్నం, మే 24, మేజర్‌న్యూస్: పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల క్రీడల కోసం ఏర్పాటుచేసిన క్రీడా మైదానాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంశెట్టి పాపారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నర్సీపట్నం ఆర్డిఓ హెచ్ వి జయరాం కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో డ్రిల్ పీరియడ్ సమయాన్ని కేవలం పిల్లల ఆటలకు మాత్రమే ఉపయోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రీడలు పిల్లల శారీరక ఆరోగ్యానికి, మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. కొన్నిచోట్ల క్రీడా మైదానాలు ఉన్నప్పటికీ గత కొన్ని ఏళ్లుగా ఉపయోగించకుండా వృధాగా వదిలేయడంతో వాటిని కొంతమంది ఆక్రమించుకుంటున్నారన్నారు. ఇటువంటి ఆక్రమణలను తిరిగి స్వాధీనం చేసుకొని ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో క్రీడా మైదానాలు తప్పనిసరిగా ఉండేలా జిల్లా కలెక్టర్, మరియు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు మోపాడ సత్యప్రసాద్, మండల కాపు సంఘం అధ్యక్షులు ఇన్నం రమణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో గోడలపై పోస్టర్లు అతికిస్తే చర్యలు తప్పవు

జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్

విశాఖపట్నం, మే 24, మేజర్‌న్యూస్: అతి సుందర నగరంగా కీర్తించబడుతున్న మహా విశాఖ నగరంలో నగర గోడలపై, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లపై, రోడ్డు విభాగినిలపై, డస్ట్ బిన్నులపై, ప్రజా ఆస్తులపై పోస్టర్లు అతికించినా, పెయింటింగ్ లు, ఇతర వ్రాతలు వ్రాసినట్లయితే, సంబంధిత సంస్థలు, ఆర్గనైజేషన్ లపై ప్రజా ఆస్తులకు భంగం వాటిల్లుతున్న దృష్ట్యా జీవీఎంసీ తగు చర్యలు చేపడుతుందని జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో విశాఖ నగరంలోని ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ సభ్యులు, మత సంబంధ సంస్థలు, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ సభ్యులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం విశాఖ నగరాన్ని సుందర నగరంగా, పరిశుభ్ర నగరంగా ఇతర నగరాలకు సూచిస్తుందని, విశాఖ నగరానికి నిత్యం సందర్శకులు, పర్యాటకులు సందర్శిస్తున్నారని, జీవీఎంసీ కోట్లాది రూపాయలు వెచ్చించి నగర సుందరీకరణ పనులను చేపట్టి నగరాన్ని ఆకర్షణీయంగా జీవీఎంసీ తీర్చిదిద్దుతోందన్నారు. నగరంలో పలువురు విచ్చలవిడిగా గోడలపై, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లపై, రోడ్డు విభాగినిలపై, డస్ట్ బిన్నులపై, ప్రజా ఆస్తులపై వ్యాపార సంబంధిత, మత సంబంధిత, వినోద సంబంధిత సంస్థలు పోస్టర్లు అతికిస్తూ, పెయింటింగులు,రాతలు వ్రాసి, అనధికారిక హోర్డింగులు, ఫ్లెక్సీలు, డిజిటల్ బ్యానర్లతో నగరాన్ని అశుభ్రపరుస్తున్నారన్నారు. నగరంలో ఎలక్ట్రికల్ ఫోల్స్ పై సెప్టిక్ క్లీనర్ ఫోన్ నెంబర్లు అసహ్యంగా రాసి ఉంటున్నాయని వాటిని నిరోధించవలసిన అవసరం ఉందన్నారు. 1997 యాక్ట్ ప్రకారం నగర సుందరీకరణకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని, అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం 1 లక్ష రూపాయలు వరకు జరిమానా విధించబడునని సిసిపి తెలిపారు. నగరంలో వ్యాపార, విందు, వినోద, మత సంబంధిత ప్రకటనలకు, ప్రచారాలకు ప్రత్యామ్నాయంగా ఎఫ్ఎం రేడియోలు, కేబుల్ టీవీలు, ప్రైవేట్ ఏజెన్సీల హోర్డింగులు, సినీ స్టైడ్స్, వార్తాపత్రికలు, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలను చేసుకునేందుకే ఈ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని సిసిపి తెలిపారు. విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా, తమ వంతు బాధ్యతగా ప్రింటింగ్ ప్రెస్ ఆర్గనైజేషన్స్, విద్యాసంస్థలు, మతపరమైన సంస్థలు, ఇతర వ్యాపార సంస్థల యాజమాన్యాలు ఇటువంటి పోస్టర్లు అతికించకుండా వ్రాతలు వ్రాయడం, అనధికారిక హోర్డింగ్లు, బేనర్లు ప్రదర్శించకుండా విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని సిసిపి వారికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పోస్టర్లు ప్రింట్ చేసేవారు వారి ఫోన్ నెంబర్లు సంస్థ పేర్లు తప్పనిసరిగా పోస్టర్లో పొందుపరచాలని సూచించారు. ఈ సమావేశం లో సిపి దొర, డిసిపి పద్మజ, డిసిపిలుఎసిపి లు, టిపిఒ లు, వార్డు ప్లానింగు సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు విజయవంతం చేయడానికి సహకరించండి

రిటర్నింగ్ అధికారి, జె.సి. భావనా పశిష్ట

పాడేరు, మే 24, మేజర్‌న్యూస్: వచ్చే నెల 4వ తేదీన స్థానిక డిగ్రీ కళాశాల లో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి భావనా వశిష్ట్ స్పష్టం చేసారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎవరు ఉల్లఘించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించమని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చిన కౌంటింగ్ ఏజెంట్ బయటకు వెళితే తిరిగి రావడానికి అనుమతించడం జరగదన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ కౌంటింగ్కు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు లో ఉంటుందని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం నిషేదించడం జరిగిందన్నారు. ఎక్కడా గుంపులు, గుంపులుగా జనం ఉండకూడదని చెప్పారు. ఐదుగురు మించి ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయోత్సవ ర్యాలీలకు ఊరేగింపులకు ఎటువంటి అనుమతులు మంజూరు చేయబడవని స్పష్టం చేసారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు హింసనుప్రేరేపించకూడదన్నారు. ఓట్లు లెక్కింపు రోజు ఎటువంటి క్రాకర్స్ కాల్చడం, లౌడ్ స్పీకరుల ఏర్పాటు చేయడం నిషేదించామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రానికి ఒక కిలో మీటరు వరకు ఎటువంటి డ్రోన్లు ఎగరవేయ కూడదన్నారు. ఎన్నికల అధికారులు జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతిస్తామన్నారు. ఓటు లెక్కింపుకు నిర్దేశించన ప్రవేశ మార్గాలు నుండి మాత్రమే ప్రవేశం అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పార్లమెంటు నియోజక వర్గాలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందిని స్థానిక ఎంపిడి ఓ కార్యాలయం జంక్షన్ నుండి వచ్చే మార్గం లో డిగ్రీ కళాశాలకు పవేశం కల్పిస్తామన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం, అరకు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు, ఏజెంట్లను, కౌంటింగ్ సిబ్బందిని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి కళాశాలకు చేరుకోవడానికి అనుమతిస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చేపలు లోడ్ లారీ బోల్తా

ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల వద్ద ఘటన

అనంతపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో సొంత్యాం ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల దగ్గర శుక్రవారం తెల్లవారుజామున 4:30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ బోల్తా పడి డ్రైవర్ క్లీనర్లకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు పశ్చిమగోదావరి జిల్లా చేబ్రోలు మండలం నారాయణ పురం నుండి బీహార్ వెళుతున్న చేపల లోడ్ లారీ సొంత్యం గ్రామం వద్ద తెల్లవారుజామున ప్రమాదం జరిగింది ఈ ప్రమాదం లో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగ లేదు డ్రైవర్ , హెల్పేర్ కు స్వల్ప గాయాలు ,తో బయటపడ్డారు ఆనందపురం పోలీస్ వారు సంఘటన స్థలానికి చేరుకొని చేపల్లోడును మరొక లారీకి ఎక్కించి ట్రాఫిక్ ని అంతరాయం లేకుండా స్థానిక పోలీసులు చర్యలు చేపట్టారు సంఘటన స్థలానికి ట్రాఫిక్ ఎస్ఐ సునీల్ చేరుకొని ట్రాఫిక్ నివారణ చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆనందపురం, మే 24, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం వెల్లంకి సమీపంలో, సాదుమఠం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు మహిళ లారీ చక్రాల కింద పడి దుర్మరణం చెందింది వివరాలు ,లోకి వెళ్తే ఎల్ కోట మండలం గనవాడ గ్రామానికి చెందిన సామర్ల నవ్య 40)తన కుమార్తె ను నారాయణ స్కూల్లో అడ్మిషన్ కొరకు ఆనందపురం మండలం పెద్దిపాలెం తన కుమారుడు రాజు బైక్ పై వస్తుండగా వెల్లంకి , సాధు మఠం సమీపం దగ్గర హైవే రోడ్డుపై వెనుక హైదరాబాద్ నుండి రాంచి చాక్లెట్ లోడ్ తో వెళ్తున్న లారీ అతివేగంతో అదుపుతప్పి బైక్ను ఢీ కొట్టింది. బైక్ బోల్తా పడి నవ్య చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది కుమారుడు రాజు ,కుమార్తె ఝాన్సీ కు స్వల్ప గాయాలై స్థానిక ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు కుమార్తి ఝాన్సీ ను కార్పొరేట్ పాఠశాలలో చదివించాలని ఆశతో పాఠశాలకు వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబ కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు సంఘటన స్థలానికి ఆనందపురం పోలీస్ సిబ్బంది చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్ చేస్తున్నారు

ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతి

అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్: మండలంలో తిమ్మరాజు పేట గ్రామంలో వెలసిన యున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆలయ ధర్మకర్త బీశెట్టి రాము ఆధ్వర్యంలో ఘనంగా తొమ్మిది రోజులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి చిడతలు పోటీలు జరుగుతాయి అని తెలిపారు.ఈ జిల్లా స్థాయి చిడతలు పోటీలులో సుమారుగా 30 టీములు పాల్గొంటున్న అని అన్నారు.మెదటి స్థానంలో నిలిచిన కోలాటం టీంకి 20 వేల నగదు, తర్వాత స్థానాల్లో నిలిచిన వారికి 14,10,8 వేలు చొప్పున బహుమతి అందిస్తామని ఆలయ ధర్మకర్త బీశెట్టి రాము తెలిపారు.జిల్లా స్థాయి చిడతలు పోటీలును అనకపల్లి ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి కోనతాల రామకృష్ణ ప్రారంభం చేయగా తర్వాత నుండి రోజుకు ఒకరు చొప్పున చిడతలు పోటీలును ప్రారంభం చేసేవారు.బ్రిడింక్స్ పార్టనర్ దొరస్వామి, ఎమ్మెల్యే విశాఖ గణబాబు, యలమంచిలి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి సుందరుపు విజయ్ కుమార్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఇలా రోజుకు ఒకరు ఈ చిడతలు తిలకించేందుకు వస్తున్నారని అన్నారు.కోలాటం పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సమర సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి రమణ, స్వేచ్ఛంద సంస్థ నిర్వాహకులు మళ్ళు నాగేశ్వరరావు అదారి నరసింహారావు వ్యవహరిస్తారు.

దళితుల భూములకు

నష్టపరిహారం చెల్లించాలి

పాయకరావుపేట, మే 24, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం, కేశవరం గ్రామం డెక్కన్ ఫైన్ కేమికల్స్ అక్రమణలో ఉన్న 10 ఎకరాల దళితులడి పట్టా భూమికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్.పి జి.వి హర్షకుమార్ డిమాండ్ చేసారు. కేశవరం గ్రామానికి చెందిన వేమగిరి సింహాచలం, ఘనశాల అమ్మజీలకు చెందిన భూముల నష్టపరిహారం కోసం కంపెనీ యాజమాన్యంతో చర్చించామని, కంపెని యాజమాన్యం స్పందించి వారికీ వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నిరుపేద మహిళలకు వెంటనే న్యాయం చేయాలనీ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల బహుజన సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ధారా సురేష్, చొడిశెట్టి వెంకటేష్,కేశవరం గ్రామస్థులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

అధిక సంఖ్యలో భక్తులు

పలాస/మందస, మే 24, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న పలాస//మందస, మండల కేంద్రంలోని సంతోషిమాత ఆలయం లోప్రత్యేక పూజలు హోమములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాల కు చెందిన భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు పసుపు కుంకుమలతో జరిపించుకున్నారు ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, పసుపు కుంకుమతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల కు ఉచిత ప్రసాదమును అందజేశారు.

కార్మికులపై కక్ష సాధింపు చర్యలు సరికాదు

మంత్రి రాజశేఖర్

గాజువాక, మే 24, మేజర్‌న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు సరికాదని ఇంటక్ ప్రధా న కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో శుక్రవారం జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ప్రగతి కోసం ఎంతో శ్రమిస్తున్న కార్మిక వర్గంపై యాజమాన్యం దాడులు సరికాదన్నారు. ప్లాంట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం స్టీల్ప్లాంట్లో పరిస్థితులు ఉన్నాయన్నారు. వామపక్షాల యూనియన్లు ప్లాంట్లో గుర్తింపు యూనియన్లోకి వచ్చిన తరువాత కార్మిక వర్గానికి తీవ్ర ఇబ్బందులు వచ్చాయన్నారు. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు మాట్లాడుతూ కార్మిక సంక్షేమంపై యాజమాన్యంను ఏనాడు ప్రశ్నించలే దని, ఇటీవల ఇచ్చిన జీతాల విషయంలో కూడా యాజమాన్యంపై ఇంటక్ తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చిందన్నారు. ఇంటక్ హయంలో అమల్లో ఉన్న కార్మిక సంక్షే మాలను నేడు కుట్రపూరితంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ విషయంలో ఇంటక్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఎన్. రాజు, గొందేశి ప్రభాకర్రెడ్డి, కొమ్ము ప్రసాద్, డి.మోహన్, సీహెచ్.సుదర్శనం, ఎ.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో పోస్టల్ బ్యాలెట్లు



పలాస/మందస, మే 24, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 38,865 పోస్టల్ బ్యాలెట్లు. ఆ తర్వాత స్థానంలో నంద్యాల జిల్లాలో 25,283 పోస్టల్ బ్యాలెట్లు - మూడో స్థానంలో కడప జిల్లాలో 24,918 పోస్టల్ బ్యాలెట్లు. రాష్ట్రంలో అత్యల్పంగా నరసాపురంలో 15,320 పోస్టల్ బ్యాలెట్లు. ఇప్పటికే పోలైన పోస్టల్ బ్యాలెట్ల వివరాలు రావడంతో ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేయాలన్న దానిపై అధికారులు చర్చ ఒక్కో టేబుల్?లో ఎన్ని లెక్కించాలనే అంశంపై రిటర్నింగ్ అధికారులకు సమాచారం పంపిన కేంద్ర ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీల్, సంతకం లేని వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని కోరిన టీడీపీ మౌఖికంగా అంగీకరించిన రాష్ట్ర సీఈవో ముఖేష్ కుమార్ మీనా.లిఖితపూర్వకంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్న టీడీపీ. డిక్లరేషన్?పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన సీల్ లేకపోయినా పరిగణలోకి తీసుకోవాల్సిందేనని డిమాండ్ రిటర్నింగ్ అధికారి ఫాసిమెయిల్, గెజిటెడ్ ఆఫీసర్ సంతకం బాధ్యత ఎన్నికల కమిషన్?దే అని చెబుతున్న విపక్షాలు.పోస్టల్ బ్యాలెట్లు భారీగా నమోదవడంతో అధికార పార్టీలో కలవరం గతంలో కంటే ఎక్కువగా నమోదు అయ్యాయని ఇది దేశంలో రికార్డు అని చెబుతున్న రాజకీయ పక్షాలు.

ఉద్యోగంలో ఉత్తమ సేవలందిస్తా

ఐఎఫ్ఎస్ శిక్షణ అధికారి మహమ్మద్ అబ్దుల్ రాహుఫ్

గొలుగొండ, మే 24, మేజర్న్యూస్: ఉద్యోగంలో బాధ్యతాయుతంగా ఉత్తమ సేవలు అందిస్తానని శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారి మహమ్మద్ అబ్దుల్ రాహుఫ్ అన్నారు. శుక్రవారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2022 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు ఎంపికై రెండేళ్లుగా శిక్షణ పొందుతున్నామన్నారు. దీనిలో భాగంగా కృష్ణ దేవి పేట రేంజ్ పరిధిలో మూడు నెలల పాటు రేంజ్ అధికారి సెక్షన్ అధికారి సిబ్బంది విధులు అటవీ పరిరక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అటవీ పరిరక్షణకై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి సుంకరి వెంకటరావు, సెక్షన్ అధికారి సుబ్బారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్లినిక్‌ను తక్షణమే మూసివేయాలని ఉత్తర్వులు

గొలుగొండ, మే 24, మేజర్న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు ఏఎల్ పురం అల్లూరి క్లినిక్ ఆర్ఎంపీ వైద్యుడు రామదాసుకు శుక్రవారం నోటీసులుజారీ చేశారు. ఈ మేరకు నోటీసులను కృష్ణదేవిపేట పిహెచ్‌సి వైద్యాధికారి హరిప్రవీణ్ రామదాసుకు అందజేశారు. రామరాసు వద్ద ప్రథమ చికిత్సకు సర్టిఫికేట్‌కి మించి అన్ని రకాలైన వైద్యం చేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, కావున క్లినిక్ ను తక్షణమే మూసివేయించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మీరు ఏమైనా సంజాయిషీ చెప్పుకోవాలంటే సదరు అధికారిని సంప్రదించాలని, అప్పటి వరకు క్లినిక్‌ను మూసి వేయాలని చెప్పారు. పై ఉత్తర్వులు పాటించని యెడలపై అధికారి వారు తీసుకొను చర్యలకు మీరే బాధ్యతవుతారని చెప్పారు.

కోర్టు స్టే ఉండగా జీవీఎంసీ అధికారులు షెడ్డులు కొట్టివేసి బలవంతంగా మిమ్మల్ని రోడ్డున పడేసారు

భీమునిపట్నం, మే 24, మేజర్న్యూస్: భీమిలి జీవీఎంసీ పరిధి ఫిష్ మార్కెట్ లో జీవీఎంసీ అధికారులు ఆక్రమణ పేరుతో తొలగించిన షెడ్డులపై కోర్టు కేసులు ఉండగా నన్ను బలవంతంగా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా తమని రోడ్డున పడేసారని కొంగరాని అప్పలకొండ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భీమిలిలో స్థానిక విలేకరులతో వృద్ధురాలైన అప్పల కొండ మాట్లా డుతూ 50 సంవత్సరాలు రేకుల షెడ్డు లో తాము బతుకుతున్నామని జీవీఎంసీ పరంగా పన్ను కట్టుతున్నామని, కోర్టు పరంగా స్టే ఉండగా జీవీఎంసీ అధికారులు దౌర్జన్యంగా వ్యతిరేకించి మా షెడ్డలను కూలదోసి మమ్మల్ని రోడ్డు న పడేసారని అని చెప్పారు. తమపై 2014లో జీవీఎంసీ అధికారులు కోర్టుకు వెళ్లగా వారి కేసును కోర్టు కొట్టివేసింది అన్నారు. కోర్టు స్టే పొంది పిల్లలతో నివసించే మా కుటుంబం గృహంలో ఉండగా కరెంట్ తీసేసి భయం సృష్టించి షెడ్డలు కూల దోసి మమ్మల్ని రోడ్డుపై కి గెంటి వేశారని బాధితులు చెప్పారు. కోర్టు స్టేకు వ్యతిరేకంగా వ్యవహరించిన జీవీఎంసీ అధికారులు న్యాయపరంగా తగిన తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. తమకు అన్యాయం చేసిన అధికారులపై చట్ట పరంగా చర్యలు తప్పదన్నారు. తమకు మరోచోట నివాసం కల్పించకుండా జీవీఎంసీ అధికారులు దారుణంగా వ్యవహరించారని బాధ్యతరాలు కొంగరాని అప్పలకొండ చెప్పారు.

కే కోటపాడులో భారీ వర్షం

హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం

కే కోటపాడు, మే 24, మేజర్న్యూస్: కే కోటపాడు లో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో భూమి చల్లబడడంతో ప్రజలు కొంత ఉపశమనం చెందారు.ఎండ నుండి ఊరట లభించింది. ఇదిలా ఉంటే ఈ భారీ వర్షం వల్ల రైతాంగం హర్షం తెలిపారు.భూమి చల్లబడి వరుణ దేవుడు కరుణించాడని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో దుక్కులకు కాయగూరల సాగుకు ఈ వర్షం బాగా ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాలు వద్ద బాధ్యతగా వ్యవహరించాలి

: ఆర్ఓ గీతాంజలి

నక్కపల్లి, మే 24, మేజర్న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఎంపికైన సిబ్బంది ఆయా పనులు విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఎక్కడ నిర్లక్ష్యం వహించవద్దని పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కె.గీతాంజలి సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎంపికైన వీఆర్వోలు ఇతర సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎటువంటి బాధ్యతలు తీసుకోవాలి ఏ విధంగా వ్యవహరించాలి అనేది క్షుణ్ణంగా వివరించారు. ఈవీఎంల వద్ద బాధ్యత వ్యవహరించాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాసిల్దార్లు శ్రీకాంత్ జానకి, రమణారావు, సూర్యనారాయణ, ఎండివోలు వి. శ్రీనివాసరావు తో పాటు పాయకరావుపేట ఎండిఓ ఎన్నికల డి టి చైనలు, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ ,ఆర్ఐ కన్నబాబు ,సర్వేర్ మూర్తి తదితరులు ఉన్నారు.

నిఘా నేత్రాలకు పాక్షిక దృష్టి లోపం

- తప్పించుకు తిరుగుతున్న నేరస్తులు
- సీసీ కెమెరాల పనితీరుపై బాదితుల అసంతృప్తి

రామభద్రపురం, మే 24, మేజర్న్యూస్: ఇటీవల నేరా లు పెచ్చు పెరిగి నేరగాళ్లు, చిల్లర దొంగలు పేట్రేగి పోతూ వరస దొంగతనాలతో గ్రామాల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. అయితే పోలీసు యంత్రాంగం సీసీ కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేసి నేరాల అదుపునకు కృషి చేస్తున్నామని ఈ నిఘా నేత్రాలు,సాంకేతిక వ్యవస్థ పటిష్టంగా దొంగల గుట్టు విప్పేస్తాయని చెపుతున్నప్పటికి వీటి పనితీరులో డొల్లతనం తేటతెల్లమవుతుంది. నిఘా నేత్రాలకు పాక్షిక దృష్టి లోపం ఏర్పడినట్లు ఉందని పలువురు విమర్శిస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇప్పటి వరకు ఏ ఒక్క నేరస్తుడు పట్టుబడిన దాఖలాలు ఇటీవల ప్రకటించబడలేదు.మండల కేంద్రంలో గత కొన్ని నెలల కిందట జరిగిన చోరీ, అడ్డుకున్న మహిళ,ఆమె భర్తను కొట్టి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తెంపుకు పోయిన ఘటన నుంచి, పలు ఆలయాల్లో దేవుని నగలు,హుండీలు చోరీ చేసుకు పోయిన వాటిలో ఇంతవరకు నేరగాళ్ళు పట్టుబడలేద. నిఘా నేత్రాల్లో కూడా ఆచూకీ దొరకలేదు.ఇటీవల ఎస్బిఐ సేవా కేంద్రంలో చోరీకి పాల్పడి లక్షా 66 వేల నగదుతో పాటు లాప్టాప్, చెక్ బుక్స్,ఏటీఎం కార్డ్స్ దొంగిలించిన నేరస్తుడు దర్జాగా,భయం,బీతి లేకుండా దొంగిలించిన ఏటీఎం కార్డులు ద్వారా నగదు తీసేందుకు సాలూరు రోడ్డు లో ఉన్న ఎస్బిఐ,కరూర్ వైశ్యా బ్యాంక్ ఏటీఎం సెంటర్లల్లో ప్రయత్నం చేసినట్లు ఆదారాలు బాదితులు ఇచ్చిన ఇంతవరకు అక్కడ ఉన్న బ్యాంక్ సీసీ ఫుటేజ్,పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పబ్లిక్ సీసీ ఫుటేజ్ ఆధారంగా నేరస్తుని ఆచూకీ తెలుసుకోలేక పోవడం సీసీ కెమెరాల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. అయితే ఇక్కడ స్థానిక ఎస్బిఐ ఆదీనంలో ఏటీఎం సెంటర్ హిటాచి అనే ఔట్ సోర్సింగ్ సంస్థ రన్ చేస్తుంది. మొదట ఇదే సెంటర్లో నగదు తీసేందుకు ప్రయత్నం జరిగినట్లు గుర్తించి ఇక్కడ సీసీ ఫుటేజ్ కోసం పోలీసులు స్థానిక బ్రాంచ్ మేనేజరుకు వివరాలు ఇచ్చినప్పటికీ సుమారు 5 రోజుల తరువాత నెట్ వర్క్ సమస్య కారణంగా ఆ సమయంలో ఫుటేజ్ రాలేదని తెలపడం విశేషం. ఇదే దొంగతనం అదే ఏటీఎంలో జరిగితే పెద్ద నష్టం జరిగి అప్పుడు కూడా నెట్ వర్క్ సమస్యే అని తెలియజేస్తారా అని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిమోట్ కంట్రోల్ తో సీసీ ఫుటేజ్ పరిశీలించి ఎక్కడో ఉండి ఇక్కడ నెట్వర్క్ సమస్య అని తేల్చి చెప్పడం....,స్థానిక బ్రాంచ్ వారికి సమస్య ఎప్పటినుంచి ఉందో తెలియజేయక పోవడం వారి ఆధ్వర్యంలోనే రన్ అవుతున్న ఏటీఎం సెంటర్లో లోపాలు,సౌకర్యాలు తెలుసు కోకుండా ఇలా నెట్వర్క్ సమస్య వలన సీసీ ఫుటేజ్ ఇవ్వలేక పోతున్నామనడం ఎస్బిఐ వంటి అతి పెద్ద బ్యాంకు అధికారులు స్పందనకు నిదర్శనంగా చెప్పుకో వచ్చును. పబ్లిక్ సీసీ కెమెరాలులో వచ్చిన ఫుటేజ్ క్లియర్ గా లేకపోవడంతో దొంగ ఆచూకీ దొరకలేదు. ఇలా ఈ నిఘా నేత్రాల పనితీరు ఉంటే ఎంత పెద్ద నేరం చేసినా తప్పించు కోవచ్చు అనే ధీమా నేరగాళ్లకు ఇచ్చినట్లేనని పలువురు బహిరంగంగా చర్చించు కుంటున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

డి ఎం ఓ జగన్ మోహన్ రావు

పార్వతీపురం రూరల్, మే 24, మేజర్న్యూస్: ప్రతీ ఒక్కరూ డ్రైడే తప్పనిసరిగా పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డా. టి. జగన్ మోహనరావు సూచించారు. బాలగుడబలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో, వీధుల్లో దోమల లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను ఎక్కడైనా గుర్తించారని సిబ్బంది ఆరా తీశారు. ఈ మేరకు ఆయన పరిశీలనలో నిల్వ నీరు పాత్రలో గుర్తించిన దోమల లార్వా ను అక్కడ స్థానికులకు చూపించి అవగాహన కల్పించారు.ఈ లార్వా వృద్ధి చెంది దొమలుగా వ్యాప్తి చెంది మలేరియా,డెంగ్యూ తదితర జ్వరాలు,సీజనల్ రోగాలకు కారణమవుతాయని అన్నారు.ఇంటిపరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.నీటి నిల్వలను గుర్తించి తొలగింపజేయడమే డ్రైడే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.వైద్య సిబ్బంది,పంచాయతీ,సచివాలయ సిబ్బంది సమన్వయంతో డ్రైడే

కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఫ్రైడే-డ్రైడే వివరాలు సంబంధిత యాప్ లో అదే రోజు ఆన్లైన్ నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, సూపర్వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది రామలక్ష్మి, శ్రీధర్, జగదీష్, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అభ్యర్థులు 8.30 లోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

డిప్యూటీ డి.ఇ.ఓ. పోస్టుల ఆన్‌లైన్ పరీక్షకు 1470 మంది అభ్యర్థులు - డి.ఆర్.ఓ. అనిత

విజయనగరం బ్యూరో, మే 24, మేజర్న్యూస్: ఏ.పి. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌డిప్యూటీ డి.ఇ.ఓ.ల నియామకం కోసం నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షకు అభ్యర్థులంతా మే 25వ తేదీ శనివారం ఉదయం 8.30 గంటల లోపే తమకు నిర్దేశించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవలసి ఉంటుందని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత చెప్పారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 7.30 గంటల నుంచి 8.30 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత వచ్చిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని స్పష్టంచేశారు. యీ పరీక్షల నిర్వహణపై డి.ఆర్.ఓ. శుక్రవారం తన ఛాంబరులో సమీక్షించారు. జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో యీ పరీక్ష శనివారం ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆన్ లైన్‌లో జరుగుతుందన్నారు. యీ పరీక్షకు 1470 మంది హాజరుకానున్నారని తెలిపారు. జి.ఎం.ఆర్.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాజాంలో 300 మంది, ఎం.వి.జి.ఆర్.కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, చింతలవలసలో 250 మంది, అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భోగాపురం మండలంలో 170 మంది, బొబ్బిలిలోని స్వామి వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో 90 మంది, సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజయనగరంలో 150, ఇయాన్ డిజిటల్ జోన్, సీతం కాలేజీ, కొండకరకాంలో 510 మంది పరీక్షకు హాజరు అవుతున్నట్టు తెలిపారు. రాజాం పరీక్ష కేంద్రంలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఉదయం 5.30, 6 గంటలకు ప్రత్యేక బస్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్‌తోపాటు ఒరిజినల్ ఫోటో గుర్తింపుకార్డు తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో ఏ.పి.పి.ఎస్.సి. అధికారులు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

ఆదర్శమే ఆయన ధ్యేయం అంకితభావమే ఆయన లక్ష్యం

పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు విలియం కేరి

దుంబ్రిగుడ, మే 24, మేజర్న్యూస్: చదువుకున్నాము ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. విధులు నిర్వహిస్తున్నాము ప్రభుత్వం జీతం ఇస్తుంది. సెలవులు ఇస్తే సొంత పనులు చేసుకుందాము అనే స్వార్థపూరిత నేటి సమాజంలో ఆదర్శమే ఆయన ధ్యేయం, అంకితభావమే ఆయన ధ్యేయంగా పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయుడు విలియం కేరి అనక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండలంలోని కొసంగూడ ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు విలియం కేరి.ఇటీవల ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ సొంత గ్రామాలకు వెళ్లి సొంత పనులు చేసుకోవడం వీలైతే వ్యాపారాలు చేయడం మరికొంతమంది రాజకీయ నేతల ప్రసన్నం కోసం నేతల వెంట తిరగడం. మరికొంతమంది పర్యాటక ప్రాంతాలను సందర్శించడం చూస్తుంటాం. అయితే అందుకు భిన్నంగా విలియం కేరి తాను విధులు నిర్వహిస్తున్న పాఠశాల పరిధిలోగల గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ పిల్లలు చదువుతున్నారా తాను ఇచ్చిన హెూంవర్క్ రాస్తున్నారా లేక పొలం పనులకు వెళుతున్నారా అనే విషయాన్ని పరిశీలిస్తూ విద్యపై ఆసక్తి కలిగేలా విద్యార్థుల తల్లిదండ్రులకు బోధిస్తూ తాను చిన్నపిల్లాడిలా విద్యార్థులతో కలసి వారికి పాఠ్యాంశాలపై వచ్చే సందేశాలను నివృత్తి చేస్తూ నిత్యం ట్యూషన్ చెప్పే ఉపాధ్యాయునిగా మారి పిల్లల బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పాఠశాలలకు సెలవులు ఇచ్చిన ఈ ఉపాధ్యాయుడు నిత్యం పాఠశాల ఉన్న గ్రామానికి ఎందుకు వెళ్తున్నారా అని సందేశాలు వచ్చినవారు ఉపాధ్యాయుడిని అడిగితే చిరునవ్వునే సమాధానం గా చెప్పి తన

లక్ష్యాన్ని నెరవేర్చేందుకు గ్రామానికి పయనం అవుతున్నారు. ఎవరు ఎలా పోతే నాకేంటి నేను హాయిగా ఉన్నానా లేనా సంతోషంగా ఎంజాయ్ చేస్తున్నానా లేదా అని చూస్తున్నా ఇటువంటి సమాజంలో అందుకు భిన్నంగా ఉపాధ్యాయుడు బడి పిల్లల భవిష్యత్తు ధ్యేయంగా బడి పిల్లలను తన సొంత పిల్లల్లా చూస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేస్తుండడం గమనార్హం. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇతని బాటలో నడిస్తే మన్యంలోని గిరి పిల్లల భవిష్యత్తులో పూలబాట అవకతప్పదు, గిరి విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటగా నడిపించేందుకు కృషి చేస్తున్న విలియంకేరిని అభినందించక తప్పదు. ఉపాధ్యాయుని పనితీరు ఆయన నడవడికను చూసిన ప్రతి ఒక్కరూ సెహబాస్ విలియం కేరి అనక తప్పదు.

ఘనంగా జార్జ్ క్లబ్‌లో యోగ ద్వితీయ వార్షికోత్సవాలు

అనకాపల్లి, మే 24, మేజర్న్యూస్: స్థానిక జార్జి క్లబ్ లో యోగా ద్వితీయ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. భారత స్వాభిమాన ట్రస్ట్, పతాంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు భిశెట్టి దొరమ్మ నాయుడు సారధ్యంలో రెండు సంవత్సరాలుగా ఎందరికో ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు ఏర్పాటు చేసేందుకు గాను అందరిచే యోగా చేద్దాం రోగాలు లేకుండా జీవిద్దాం అనే సంకల్పంతో రాందేవ్ బాబా ఆశీస్సులతో ఇప్పటికె 80 మంది సహా ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి ఉన్నారు. జిల్లాలో పలు సెంటర్ల ద్వారా మరింత యోగాని అందరికీ దగ్గర చేసేందుకు అనకాపల్లి జార్జి క్లబ్ నందు నిరంతర యోగ శిక్షణ తరగతులు ప్రతిరోజు జరుగుతున్నాయి. ద్వితీయ సంవత్సర వేడుకల్లో భాగంగా యోగా గురువు నాయుడు మాట్లాడుతూ మూడు రోజులు కార్యక్రమాల్లో భాగంగా 24న జల యోగ కార్యక్రమం శారదా నగర్ లో గల ఈశ్వర్ స్విమ్మింగ్ పూల్ నందు శ్వాసపై ధ్యాస పెంపొందించేందుకు జలాశనాలు నిర్వహించడం జరిగిందన్నారు.

25 న యోగ పై నగర సంచరణ యోగాతో శరీరము ఆయుధం అయితే ఆరోగ్యం జీవితకాలం బానిస అవుతుంది దీనిపై పట్టణ ప్రధాన కోడలినందు ఆరోగ్యం పెంపొందించుకునే విధంగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. 26న పూజ్య స్వామి రిత్ దేవ్ మహారాజ్ జి, పతంజలి యోగపీట్ హరిద్వార, శ్రీ జొన్నలగడ్డ శ్రీనివాసులు ఏపీ భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు, ప్రముఖులు విచ్చేస్తున్నారు అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమం సాయంత్రం 5.00 గం.లకు గాయత్రీ, మృత్యంజయ హెూమం మహిళలచే యోగాసనాల ప్రదర్శన, యోగా విషిష్టత గూర్చి వివరించి పలు అనారోగ్య సమస్యలకు ఏ ఆసనాలు బాగా అనుకూల మంచి ఫలితాలను ఇస్తాయో వాటిపై వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాజిగ్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బి ఎస్ ఎం కె జోగి నాయుడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, వి చంద్రశేఖర్, బీమర్శెట్టి శ్రీనివాసరావు, జి మంగయ్య, కె వి వి సత్యనారాయణ, కాంద్రేగుల చిన్న, కోలాపర్తికన్నబాబు, పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, మల్ల నరసింగరావు, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి(మహిళాయోగా), రవణమ్మ, అన్ని ప్రాంతాల యోగ సాధకులతో పాల్గొన్నారు.

గ్రామంలో డోర్ టు డోర్ సర్వే

బొబ్బిలి, మే 24, మేజర్న్యూస్: రాష్ట్ర సంచాలకులు ఆదేశాను సారం జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సమ న్వయ కర్త ఉత్తర్వుల ప్రకారం బొబ్బలి మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లో ఇంటింటి సర్వే వివరాలు సేకరణ చేపట్టారు.ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి మండలం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు గుర్తింపు సర్వే నిమిత్తం కారాడ గ్రామం లో అంగన్వాడీ కేంద్రాల్లో, మరియు గ్రామంలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించిండం జరిగింది. ఈ సర్వే లో సహిత విద్యా ఉపాధ్యాయులు పి.కృష్ణమోహనరావు, జి. రవి, నిర్వహించారు. ఇంతవరకు క్రొత్తగా ప్రత్యేక అవసరాలు పిల్లలను 14 మంది ని గుర్తించి వారిని పాఠశాల లో నమోదు చేయడం జరిగింది. ప్రత్యేక అవసరాలు పిల్లలకు లభ్యమయ్యే ధృవ పత్రాలు కోసం, వారికి ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను కోసం తల్లి దండ్రులు కు వివరించడం జరిగింది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బొబ్బిలి, మే 24, మేజర్న్యూస్: భార్య హత్య కేసులో నిందితుడు భర్త అనుమా నస్పద స్థితిలో మృతి చెందారు. మండలం కమ్మవలస గ్రామానికి చెందిన పాత ని వలస కవిటి నాయుడు ఫిబ్రవరి 20న బార్య ను ఇనుప రాడ్ తో దాడి చేసి హత్య కేసులో నిందితుడు. ఈ మేరకు గురువారం రాత్రి పోలంతో చెట్టుకు ఉరి వేసుకుని అనూమాన స్పద స్థితిలో మృతి చెందాడు.మృతుడ తమ్ముడు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడుకు ఇరువురు కుమారులు ఉన్నారు.

భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎస్పి



విజయనగరం క్రైమ్, మే 24, మేజర్న్యూస్: ఎన్నికల కౌంటింగ్ కేంద్ర వద్ద పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. ఎస్పీ దీపిక శుక్రవారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల స్థాయిలో భద్రతను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భద్రత ఏర్పాట్లకు ఎటువంటి విఘాతం కలగకుండా సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్పి పోలీస్ అధికారులకు సూచించారు.

వైభవంగా ముగిసిన గెద్దపేట రాజ్యలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు

తరలివచ్చిన వేలాది మంది బందువులు

పద్మనాభం, మే 23, మేజర్న్యూస్: మండలంలో గెద్దపేట గ్రామ ప్రారంభంలో కొలువు దీరిన రాజ్యలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు బుదవారంతో వైభవంగా ముగిసాయి.అయితే అనుపోత్సవంను గురువారం రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజుల నుండి జరుగుతున్న పండగ నేటితో ముగిసింది. అనుపోత్సవం సందర్భంగా సాయంత్రం గ్రామ సతకం పట్టువద్ద పూర్వం నుండి వస్తున్న ఆచారం ప్రకారం రథోత్సవంను నిర్వహించారు.అనంతరం సతకం పట్టు నుండి అమ్మవారిని పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి ఆలయం వద్దకు తీసుకొచ్చి అనుపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకుడు గెద్ద ప్రసాదు రెండు కేజీల మూడు వంద గ్రాముల వెండికిరీటంను అమ్మవారికి బహుకరించారు.అయితే చాలా కాలం తరువాత పండగ చేయడంతో వేలాది మంది బందువులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు,సర్పంచ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ మంజు బార్గవి,ఉత్సవ కమిటీ సభ్యులు సూరినాయుడు, ప్రసాదు, పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ విద్యార్థులకు అభినందన సభ

దేవరాపల్లి, మే 24, మేజర్న్యూస్: మండల కేంద్రమైన దేవరాపల్లి ఉషోదయ పాఠశాలలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కొరుప్రోలు శ్రీను ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులకు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఏప్రిల్ ఒకటి నుంచి 25వ తేదీ వరకు 120 మంది విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ నిర్వహించడం జరిగింది. పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీలో విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాలలో ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిరుపేద విద్యార్థిని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కోచింగ్ సెంటర్ ను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కొరుప్రోలు శ్రీను ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ లు పెద్దాడ వెంకటరమణ, వేచలపు అప్పలనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది కే జ్ఞానేశ్వర్ రావు, రమేష్ సురేష్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గడంతో మామిడి రైతులు కుదేలు

కే కోటపాడు, మే 24, మేజర్న్యూస్: ధరలు తగ్గడంతో మామిడి రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ ఏడాది కాపు తగ్గినప్పటికీ చెప్పుకో దగ్గ స్థాయిలో మామిడికాయలు కాపు కాయడంతో రైతులు ఆనందించారు. పంట చేతికి వచ్చే సమయానికి మామిడిపండ్ల రేట్ తగ్గిపోవడంతో ఆర్థికంగా న